మహబూబ్‌నగర్ వార్త

నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగుళాంబ గద్వాల / నారాయణపేట



## రైతుల భూములకు హద్దులతో భూ ఆధార్




అధికారులతో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్

**నారాయణ పేట, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త :** రైతుల భూములకు ఖచ్చితమైన హద్దులు నిర్ణయించి భూఆధార్ అందించేందుకు ప్రభుత్వం భూముల రీసర్వే కార్యక్రమాన్ని ప్రారంభించిందని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ తెలిపారు. గ్రామ పట్టాలు లేని సమస్యాత్మక గ్రామాలను గుర్తించి ఆధునిక సాంకేతిక పరికరాలతో సర్వే నిర్వహించనున్నట్లు చెప్పారు. కలెక్టరేట్ వీసీ హాల్‌లో సంబంధిత అధికారులతో కలెక్టర్ సన్నాహక సమావేశం నిర్వహించారు. భూ వివాదాలు పెరుగుతున్న నేపథ్యంలో ఖచ్చితమైన కొలతలు నిర్ధారించడం ద్వారా వివాదాలకు చెక్ పెట్టవచ్చని ఆమె పేర్కొన్నారు. రీ సర్వే కోసం నారాయణపేట మండలం శేర్నపల్లి, నర్వ మండలం జంగం రెడ్డి పల్లి, కొత్తపల్లి గ్రామాలను ఎంపిక చేశారు. ఈ గ్రామాల్లో ప్రభుత్వ భూములు, రోడ్లు, భవనాలు, అటవీ, దేవాదాయ, శిఖం భూములను గుర్తించి సమగ్ర మ్యాపులు రూపొందిస్తారు. సర్వేకు ముందు రోజు టామ్‌టామ్ ద్వారా గ్రామాల్లో సమాచారం ఇవ్వాలని ఆదేశించారు. గ్రామ సభలు నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించాలని, పంచాయతీ కార్యాలయాల్లో పట్టాదారుల వివరాలు ప్రదర్శించాలని సూచించారు. పహాణి ప్రకారం పట్టాదారులు, అనుభవదారుల సమక్షంలో భూముల సరిహద్దులు, అక్షాంశాలు, రేఖాంశాలు నమోదు చేయబడతాయి. శుక్రవారం నుండి ఎంపిక చేసిన గ్రామాల్లో రీసర్వే ప్రారంభించేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. సమావేశంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ శ్రీను, ఆర్డీవో రామచందర్ నాయక్, సర్వే ల్యాండ్ ఏ.డీ వేణుగోపాల్, కోస్గి తహసీల్దార్ బక్క శ్రీనివాస్, నారాయణపేట తహసీల్దార్ అమరేంద్ర కృష్ణ, సర్వేయర్లు పాల్గొన్నారు.

## 84 భవనాలు.. రూ.8.40 కోట్లు..

- గ్రామ మహిళా సంఘాలకు మంచి రోజులు
- భవనాల నిర్మాణంతో మహిళాభివృద్ధికి చేయూత


**ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి వెల్లడి**



**జడ్చర్ల, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త :** జడ్చర్ల అసెంబ్లీ నియోజకవర్గంలో మహిళా సంఘాలకు చెందిన 84 గ్రామైక్య సంఘాల (వీఓలు)కు రూ.8.40 కోట్ల వ్యయంతో సొంత భవనాలను నిర్మించడానికి ప్రభుత్వం నిధులను మంజూరు చేసిందని జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి వెల్లడించారు. మహిళా సాధికారత సాధనలో కీలకంగా నిలుస్తున్న గ్రామ మహిళా సంఘాలకు సొంత భవనాల నిర్మాణంతో మహిళలు మరింతగా అభివృద్ధి చెందే అవకాశం ఏర్పడుతుందని అభిప్రాయపడ్డారు. జడ్చర్ల నియోజకవర్గం పరిధిలోని ఆరు మండలాల్లో ఈ భవనాల నిర్మాణం మంజూరైయిందని గురువారం మీడియాకు విడుదల చేసిన ఒక ప్రకటనలో అనిరుధ్ రెడ్డి తెలిపారు. ఉపాధి హామీ పథకంలో భాగంగా ఒక్కొక్కటి రూ. 10 లక్షల వ్యయంతో నిర్మించే వీఓ భవనాల్లో ఊర్కొండ మండలానికి 16, మిడ్జిల్ మండలానికి 5, రాజాపూర్ మండలానికి 8, బాలానగర్ మండలానికి 17, జడ్చర్ల మండలానికి 14, నవాబుపేట మండలానికి 24 చొప్పున మంజూరు అయ్యాయని చెప్పారు. గ్రామీణ ప్రాంతాల్లో గ్రామ మహిళా సంఘాలు క్రియాశీలకంగా పని చేస్తున్న ప్రాంతాల్లో భవనాలు కట్టడానికి భూమి అందుబాటులో ఉంటే విఓ భవనాలను నిర్మించడానికి అవకాశం ఉంటుందని చెప్పారు. ప్రస్తుతం నియోజకవర్గంలో 84 విఓ భవనాలను రూ.8.40 కోట్ల వ్యయంతో నిర్మించనున్నారని తెలిపారు. ఈ భవనాల నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించినట్లు ఎమ్మెల్యే వెల్లడించారు.

## తప్పని ఓట్ల తిప్పలు..!

- పలకరింపులో పెరిగిన ఆప్యాయత
- ఒక్క ఓటర్‌ని కూడా వదలని అభ్యర్థులు
- ఖర్చులు ఎంతైనా సరే హామీలతో హల్‌చల్



**వనపర్తి ప్రతినిధి, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త :** వనపర్తి పురపాలికలో 33 వార్డులు ఉండగా 64వేల190మంది ఓటర్లు కలిగి ఉన్నారు. అందులో సుమారు 10 శాతం ఓటర్లు ఇతర నగరాలు,పట్టణాల్లో ఉంటున్నట్లు అభ్యర్థులు గుర్తించారు. ఒక్కోవార్డు నుంచి సుమారు 100 నుంచి 200మంది ఓటర్లు ఉద్యోగ,ఉపాధి రీత్యా వివిధప్రాంతాల్లో నివసిస్తుండడంతో అభ్యర్థులకు ఆ ఓటర్లను ఓటువేసేందుకు వారిని రప్పించడంలో తిప్పలు తప్పడం లేదని చెప్పవచ్చు. ఒక్క ఓటు సైతం అభ్యర్థుల గెలుపోటములను తారుమారు చేస్తుంది. మున్సిపల్ ఎన్నికల్లో వార్డుల పరిధి చిన్నగా ఉండటం వల్ల కొన్నిసార్లు పది లోపు ఓట్లతోనే జయాపజయాలు సంభవిస్తున్నాయి. ఈనేపథ్యంలో ప్రతి ఓటరును ప్రసన్నం చేసుకునేందుకు అభ్యర్థులు ప్రయత్నిస్తున్నారు.స్థానిక ఓటర్లతో పాటు ఉద్యోగ, ఉపాధి రీత్యా వివిధ మహానగరాల్లో నివసిస్తున్న వారిపైనా ప్రత్యేక దృష్టి సారిస్తున్నారు. వనపర్తి పట్టణంలోని రెండు వార్డులలో తీర్థయాత్రలకు వెళ్లాల్సి న దాదాపు 150 మంది ఓటర్లను ఎన్నికల తర్వాత వెళ్ళమని అభ్యర్థించినట్లు తెలుస్తుంది. పోలింగ్ జరగటానికి కేవలం 5 రోజుల వ్యవధి మాత్రమే ఉండటంతో ఇప్పటి నుంచే వలస ఓటర్ల వివరాలు ఆరా తీస్తున్నారు. ఖర్చు ఎంతైనా సరే ?వలస వెళ్లినవారి ఫోన్ నంబర్లతో వాట్సాప్ గ్రూప్లు సృష్టిస్తున్నారు. అభ్యర్థులు నేరుగా వీడియో కాల్స్ ద్వారా వారితో మాట్లాడుతూ ఓటేసేందుకు రావాలని కోరు తున్నారు. సుదూర ప్రాంతాల్లో నివసిస్తున్న ఓటర్లకు ప్రయాణం ఒక పెద్ద ఆటంకం.దీనిని అధిగమించటానికి అభ్యర్థులు భారీగా ఖర్చు చేసేందుకూ సిద్ధమ వుతున్నారు. రాకపోకలకు అయ్యే ఖర్చులు భరిస్తామని, అవసరమైతే ప్రత్యేక వాహనాలు సమకూర్చుతామని స్పష్టం చేస్తున్నారు.పలకరింపులో పెరిగిన ఆప్యాయమొన్నటి వరకు ఒకలా ఉన్న పలకరింపులు ఒక్కసారిగా మారడంతో పాటు ఆప్యాయతలు పెరిగాయని కొంతమంది అభిప్రాయపడుతున్నారు. మన ఇద్దరం ఒకే సామాజిక వర్గానికి చెందిన వారమని మీకు దూరపు చుట్టమునని, గతంలో ప్రతిపక్ష పార్టీ అభ్యర్థిని గెలిపించారు కనుక, ఈసారి నాకు ఒక అవకాశం ఇవ్వాలని ఇలా రకరకాలుగా ఓటర్లను ప్రసన్నం చేసుకునే ప్రయత్నంలో పడ్డారు.హామీలతో హల్చల్‌మాకు ఓటు వేస్తే వార్డు సమస్యలు పరిష్కరిస్తామని ,ప్రభుత్వ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందేలా చేస్తామని, వార్డుల్లో డ్రైనేజీలు, వీధిలైట్లు వంటి ఏ పనినైనా ఒక్క ఫోన్ కాల్ తో పూర్తి చేస్తామని హామీలు గుప్పిస్తున్నారు. అభ్యర్థులు ఆయా వార్డుల్లో తమ అనుచరులతో ప్రత్యేక బృందాలను నియమిస్తున్నారు. ప్రతి ఇంటికి వెళ్లి ఓటర్ల వివరాలు సేకరిస్తున్నారు. మనోళ్లు ఎక్కడ ఉంటున్నారు? ఫోన్ నంబర్లు ఏమిటి? ఎవరికి సన్నిహితులు? వంటి వివరాలు ఆరా తీస్తున్నారు. సామాజిక సమీక రణాలను బట్టి ఆయా వర్గాల నాయకులను రంగంలోకి దించి వలస ఓటర్లను ప్రసన్నం చేసుకుంటున్నట్లు తెలుస్తోంది. వలస ఓటర్లు ఎక్కువగా ఉండే నగరాలకు ఆయా సామాజిక వర్గాల నాయకులను పంపించి వ్యక్తిగతంగా కలిసేందుకు ఏర్పాట్లు చేస్తుండటం గమనార్హం.



మధ్యాహ్న భోజనాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్

## కోయిలకొండలో కలెక్టర్ పర్యటన

**కోయిలకొండలో సి.హెచ్.సి, జడ్.పి ఉన్నత పాఠశాల,తహాశీల్దార్ కార్యాలయంలను ఆకస్మిక తనిఖీ చేసిన కలెక్టర్ విజయేంద్రబోయి**

**కోయిలకొండ ఫిబ్రవరి 5, ప్రభాతవార్త:** కోయిలకొండ మండలం పర్యటనలో భాగంగా జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి మండల కేంద్రంలో ఉన్న సామాజిక ఆరోగ్య కేంద్రం సిహెచ్‌సి,జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, తహసీల్దార్ కార్యాలయాలను గురువారం ఆకస్మిక తనిఖీ నిర్వహించారు.ముందుగా సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన జిల్లా కలెక్టర్, అక్కడ చికిత్స పొందు తున్న రోగులు, గర్భిణీ స్త్రీలతో మాట్లాడి వారికి – మిగతా3లో..

## ఉత్తమ ఫలితాలు సాధించాలి :జిల్లా కలెక్టర్

### 10వ తరగతి పబ్లిక్ పరీక్షలపై అవగాహన తరగతులు



హాజరైన అధ్యాపకులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు



మాట్లాడుతున్న కలెక్టర్ విజయేంద్ర బోయి

**మహబూబ్‌నగర్ బ్యూరో, ఫిబ్రవరి 5 ప్రభాత వార్త:** పదో తరగతి విద్యార్థులు ప్రణాళిక బద్ధంగా కష్టపడి చదివి, ఆత్మవిశ్వాసంతో పరీక్షలు రాసి మంచి మార్కులతో ఉత్తమ ఫలితాలు సాధించాలని అని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి అన్నారు. షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ పదవ తరగతి ఎస్‌సి సంక్షేమ వసతి గృహ విద్యార్థిని, విద్యార్థులకు గురువారం అంబేద్కర్ కళా భవన్ లో నిర్వహించిన వార్షిక పరీక్షలపై ప్రేరణ, అవగాహన తరగతుల కార్యక్రమంలో ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ 10వ తరగతి విద్యార్థిని విద్యార్థులతో మాట్లాడుతూ వారు పరీక్షలకు ఏ విధంగా సిద్ధమౌతున్నారని అడిగి తెలుసుకున్నారు. పరీక్షలు అనగానే భయం ఉంటుందని, మీకు కూడా భయం, ఒత్తిడి ఉందా? అని అడిగారు. ఎస్ఎస సి పబ్లిక్ పరీక్షలకు భయపడాల్సి న అవసరం లేదని కలెక్టర్ స్పష్టం చేశారు. ఆత్మవిశ్వాసంతో ప్రణాళికాబద్ధంగా చదివితే ఎస్ఎస్‌సి పరీక్షలను సులభంగా పాస్ అవుతారని తెలిపారు.విద్యార్థులు కేవలం ఉత్తీర్ణతకే కాకుండా అత్యధిక మార్కులు సాధించాలనే లక్ష్యంతో కష్టపడి చదవాలని సూచించారు. ఈ కీలక సమయంలో విద్యార్థిని, విద్యార్థులు సమయాన్ని వృథా చేయకుండా ప్రతి నిమిషాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. విద్యార్థులు గణితం, ఫిజిక్స్, హిందీ కఠినమైన విషయాలను ప్రణాళికతో చదవాలని, మాక్ టెస్టులు రాయడం, ప్రాక్టీస్ పేపర్లు సాధన చేయడం ద్వారా ఈ సబ్జెక్టుల్లో కూడా మంచి మార్కులు సాధించవచ్చని తెలిపారు. హిందీ భాషపై ప్రావీణ్యం సాధించడం కష్టమేమీ కాదని, బాగా అభ్యాసం చేయాలని అన్నారు. మాతృభాషపై పట్టు ఉన్నవారు ఇతర భాషలను కూడా సులభంగా నేర్చుకోవచ్చని అన్నారు. తాను కూడా స్పానిష్ భాష నేర్చుకోవాలనే ఆసక్తి కలిగి ఉన్నానని ఉదాహరణగా చెప్పారు. విద్యార్థులు మొబైల్ ఫోన్లలో రీల్స్ చూసి సమయం వృథా చేయకుండా, చదువుకు ఉపయోగపడే మంచి యాప్‌లను చూడాలని సూచించారు. విద్యార్థుల తల్లిదండ్రులు కష్టపడి పని చేసి పిల్లలను హాస్టళ్లలో చేర్చారని, వారి ఆశలను నిలబెట్టాల్సిన బాధ్యత విద్యార్థుల పై ఉందని కలెక్టర్ తెలిపారు. యోగా, ధ్యానం చేయడం ద్వారా ఏకాగ్రత పెరుగుతుందని అన్నారు. పరీక్షా సమయంలో ప్రశ్నపత్రం చూసి ఆందోళన చెందవద్దని, ప్రశ్నాపత్రాన్ని పూర్తిగా చదివి తెలిసిన ప్రశ్నలను ముందుగా రాయాలని సూచించారు. అలా చేస్తే ఆత్మవిశ్వాసం పెరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్, జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ అధికారిణి సునీత, సహాయ సాంఘిక సంక్షేమ శాఖ అధికారి సుదర్శన్, అధికారులు, అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీనివాస్ గౌడ్.. ఇకనైనా నాటకాలు మానుకో

- రాజకీయ స్వార్థం కోసమే ఏడుపు నాటకం
- గతంలో వందల మందిని ఏడిపించింది మర్చిపోయావా
- ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి

**మహబూబ్‌నగర్ బ్యూరో, ఫిబ్రవరి 5 ప్రభాత వార్త :** మాజీ మంత్రి ప్రజలను మభ్యపెట్టే రాజకీయ నాటకాలు ఇకనైనా మానుకోవాలని ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి తీవ్ర స్థాయిలో విమర్శించారు. జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో గురువారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ చెరువుకట్టపై నిలబడి మాజీ మంత్రి చేసే నాటకీయ ప్రదర్శనలను చూసి ప్రజలు నవ్వుకుంటున్నారని ఎద్దేవా చేశారు. ఒకసారి ఎమ్మెల్యేగా, ఐదేళ్లపాటు మంత్రిగా పనిచేసిన సమయంలో మహబూబ్‌నగర్ అభివృద్ధి కోసం ఏం చేశారో చెప్పాలని డిమాండ్ చేశారు. పట్టణానికి విద్యా సంస్థలు, ఐఐఐటీ, ఇంజినీరింగ్ కళాశాలలు తీసుకురావాలని అప్పటి సీఎం కేసీఆర్ వద్ద ఒక్కసారి కూడా ఎందుకు అడగలేదని ప్రశ్నించారు. అధికారంలో ఉన్నప్పుడు ప్రజల సమస్యలపై మాట్లాడని వారు ఇప్పుడు కన్నీళ్లు పెట్టుకోవడం రాజకీయ స్వార్థమేనని మండిపడ్డారు. మీ వల్ల ఎన్ని కుటుంబాలు నష్టపోయాయో, ఎంత మంది ప్రజలు ఆవేదన చెందారో , ఉద్యమకారుల కుటుంబాలు సైతం నాడు ఎంత ఎడ్చాయో జిల్లావాసులకు బాగా తెలుసని అన్నారు. మెయిన్ రోడ్డుపై కప్పు-సాసర్ వాటర్ చూపించి అభివృద్ధి చేశామని చెప్పుకోవడం ప్రజలను అవమానించడమేనని విమర్శించారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం మాటలకే పరిమితం కాకుండా చేతల్లో అభివృద్ధి చూపిస్తోందని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహబూబ్‌నగర్ కార్పొరేషన్ అభివృద్ధికి రూ.2 వేల కోట్ల విలువైన పనులకు శంకుస్థాపన చేయడం చరిత్రలోనే పెద్ద ముందడుగని అన్నారు. గతంలో ఎక్కడా లేని విధంగా అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థకు రూ.603 కోట్లు, మహబూబ్‌నగర్ ప్రజల దాహార్తిని తీర్చేందుకు శాశ్వత తాగునీటి సరఫరాకు రూ.220 కోట్లు మంజూరు చేయించామని స్పష్టం చేశారు. పట్టణ ప్రజలకు రెండు రోజులకోసారి నీళ్లు ఇచ్చామని గత పాలకులు చెప్పుకోవడం పూర్తిగా అసత్యమని, జనాభా పెరుగుదలను ముందే గుర్తించి అప్పట్లో కాంగ్రెస్ ప్రభుత్వం రామన్ పాడ్ ద్వారా నీటి సౌకర్యం కల్పించిందని గుర్తు చేశారు. అలాగే 2012లో తాను ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వ సహకారంతో రూ.80 కోట్ల వ్యయంతో కోయిల్ సాగర్ నుంచి పట్టణానికి శాశ్వత తాగునీరు తీసుకువచ్చిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. అధికారంలో ఉన్నప్పుడు అభివృద్ధి చేయలేని వారు, ఇప్పుడు భావోద్వేగాలతో ప్రజలను తప్పుదారి పట్టించేందుకు ప్రయత్నించడం ఫలించదని, మున్సిపల్ ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని మాజీ మంత్రి చేస్తున్న డ్రామాలు ప్రజలు గమనిస్తున్నారని ఎమ్మెల్యే యెన్నం స్పష్టం చేశారు. ఈ సమావేశంలో రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఒబేదుల్లా కొత్వాల్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ మల్లు నర్సింహారెడ్డి, మున్సిపల్ మాజీ చైర్మన్ ఆనంద్ గౌడ్, నాయకులు వినోద్ కుమార్, చంద్రకుమార్ గౌడ్, అమరేందర్ రాజు తదితరులు పాల్గొన్నారు.




విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతున్న ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి

## ప్రతి వార్డులో బీజేపీ అభ్యర్థులను గెలిపించాలి

**నారాయణపేట, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త :** నారాయణపేట జిల్లా చౌక్ సెంటర్‌లో మున్సిపాలిటీ ఎన్నికల ప్రచారంలో భాగంగా నిర్వహించిన కార్నర్ మీటింగ్‌లో మహబూబ్‌నగర్ ఎంపీ డీకే అరుణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నారాయణపేట ప్రజలు ప్రతి వార్డులో బీజేపీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. నేను పేటకు వచ్చినట్లయితే మీ ఇంటింటికి వచ్చి ఓటు అడిగినట్లే భావించండి" అని ఆమె పేర్కొన్నారు. ఎంపీగా ఉన్న తన కాలంలో మున్సిపాలిటీలో బీజేపీ గెలవలేదనే మాట రానివ్వకుండా చూడాలని ప్రజలను అభ్యర్థించారు. కేంద్ర ప్రభుత్వం అమృత్ పథకం ద్వారా మున్సిపాలిటీల్లో డ్రైనేజీ, రహదారులు, తాగునీటి సరఫరా కోసం నిధులు అందిస్తోందని తెలిపారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద గృహనిర్మాణ నిధులు ఇస్తున్నప్పటికీ, వాటిని కొందరు ఇందిరమ్మ కమిటీల ద్వారా కాంగ్రెస్ కార్యకర్తలకు మాత్రమే ఇవ్వాలని ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. బీజేపీ ప్రభుత్వం వస్తే ప్రతి పైసా అభివృద్ధికే వినియోగమవుతుందని, మున్సిపాలిటీలు వేగంగా అభివృద్ధి చెందుతాయని ఆమె చెప్పారు. మహిళలకు రుణాలు, ముద్రయోజన ద్వారా చిరు వ్యాపారులకు రుణాలు అందుతున్నాయని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం తెలంగాణ అభివృద్ధికి భారీగా నిధులు ఇస్తోందని, భారతదేశం అభివృద్ధిని చూసి ధనిక దేశాలు ఈర్షపడుతున్నాయని తెలిపారు. 2027 నాటికి భారత్ ప్రపంచంలో ముందంజలో ఉండేలా ప్రధాని నరేంద్ర మోదీ పనిచేస్తున్నారని,ఆయన నాయకత్వాన్ని బలపరచాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు రూ.2500, వృద్ధులకు రూ.4000 పెన్షన్ వంటి హామీలు అమలు చేయలేదని విమర్శించారు. రాష్ట్రంలో నిధుల కొరత ఉందని ఆరోపించారు. కర్ణాటకలో కాంగ్రెస్ హామీలు అమలు కాలేదని, అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటోందని పేర్కొన్నారు.




మాట్లాడుతున్న ఎంపి డికె అరుణ

## నల్లమల్ల టైగర్ రిజర్వ్ ఫారెస్ట్ స్టడీ టూర్ భవిష్యత్ పాలనకు మార్గదర్శకం కావాలి

- గ్రూప్-1 అధికారులు క్షేత్రస్థాయి పరిశీలన
- శిక్షణ తరగతులను ఆసక్తితో పాల్గొని సద్వినియోగం చేసుకోవాలి
- ఎంసీహెచ్‌ఆర్డీ వైస్‌చైర్ పర్సన్ శాంతికుమారి




సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త:** ఎంసీహెచ్‌ఆర్డీ ఆధ్వర్యంలో గ్రూప్-1 అధికారులకు నాగర్‌కర్నూల్ జిల్లాలో 2 బ్యాచులుగా గత మూడు రోజులుగా నిర్వహిస్తున్న నల్లమల్ల అటవీ ప్రాంత ట్రెక్కింగ్ మరియు స్టడీ టూర్ శిక్షణ తరగతుల చివరి రోజు గురువారం ఉదయం నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్‌తో కలిసి ఎంసిహెచ్‌ఆర్డీ వైస్ చైర్మన్ శాంత కుమారి సందర్శించారు. అచ్చంపేట గిరిజన సంక్షేమ శాఖ శిక్షణ కేంద్రంలో శిక్షణ అధికారులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా అటవీ ప్రాంతంలో సందర్శించిన వివిధ ప్రదేశాల వివరాలు, అక్కడ పొందిన అనుభూతులను శిక్షణ పొందుతున్న గ్రూప్-1 అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా శాంతికుమారి మాట్లాడుతూ క్షేత్రస్థాయి శిక్షణ ద్వారా పరిపాలనా వ్యవస్థను నేరుగా అవగాహన చేసుకునే అవకాశం లభిస్తుందని ఆమె అన్నారు. ప్రజల సమస్యలను దగ్గర నుంచి తెలుసుకొని సమర్థవంతమైన నిర్ణయాలు తీసుకునేందుకు ఈ తరహా శిక్షణ భవిష్యత్తు పాలనకు ఎంతో దోహదపడుతుందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ ఆశయాలను అనుగుణంగా పేద ప్రజలకు మెరుగైన సేవలు అందించేలా సన్నద్ధం కావాలని కోరారు. అధికారులు బాధ్యతాయుతంగా శిక్షణ కార్యక్రమాల్లో పాల్గొని, పొందిన అనుభవాన్ని తమ విధుల నిర్వహణలో అమలు చేయాలని ఆమె సూచించారు.నల్లమల్ల అటవీప్రాంతానికి విశేష ప్రాముఖ్యత ఉందని, ముఖ్యంగా టైగర్ రిజర్వ్ ఫారెస్ట్‌తో పాటు చెంచు గిరిజనుల జీవన విధానం అడవితో విడదీయరాని బంధంగా ముడిపడి ఉందని ఆమె పేర్కొన్నారు. చెంచు గిరిజనుల ఆచారాలు, సంప్రదాయాలను గౌరవిస్తూనే వారి సామాజిక, ఆర్థిక స్థితిగతులను అధ్యయనం చేయాలని గ్రూప్-1 అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ నాగర్ కర్నూల్ జిల్లా యంత్రాంగం గత 3 రోజులుగా గ్రూప్-1 అధికారులకు నల్లమల్ల టైగర్ రిజర్వ్ ఫారెస్ట్ లో శిక్షణ ట్రెక్కింగ్ – మిగతా3లో..




మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్

## ఎస్ఐఆర్ మ్యాపింగ్ వేగవంతం చేయాలి

**అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ ఆదేశం**

**మహబూబ్‌నగర్ బ్యూరో,ఫిబ్రవరి 5 ప్రభాతవార్త :** ఎస్ఐఆర్ 2025 మాపింగ్ త్వరగా పూర్తి చేయాలనీ అన్ని మండలాల బిఎల్ఓ సూపర్‌వైజర్లకు అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ ఆదేశాలు జారీ చేశారు. అదనపు కలెక్టర్ రెవెన్యూ మధుసూదన్ నాయక్ జిల్లాలో అన్ని మండలాల బిఎల్ఓ లకు సంబంధించి బిఎల్ఓ సూపర్‌వైజర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. సీఈఓ జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ తీసుకోవడం జరుగుతుందని అందులో భాగంగానే మనజిల్లాకు సంబంధించి మూడు నియోజక వర్గాలలో ఎస్ఐఆర్ 2025 మీద జిల్లా కలెక్టర్ ప్రతివారం సమావేశం ఏర్పాటు చేయడం జరుగుతుంది. బిఎల్ఓ, సూపర్‌వైజర్లు అందరితో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించడం రేపటి నుంచి ఎక్కడైతే వాళ్ళకు కేటాయించిన బిఎల్ఓలు ఉన్నారో ఎస్ఐఆర్ మ్యాపింగ్ విషయంలో వెనుకబడి ఉన్న బిఎల్ఓల మీద ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని తగు సూచనలు అందజేశారు. రేపటి నుంచి బిఎల్ఓ సూపర్‌వైజర్లకు కూడా హౌస్ టు హౌస్ ఇంటింటికి తిరిగి వాళ్ళతో పాటు సూపర్‌వైజర్లు తిరిగి వాళ్లకు అవగాహన కల్పించి ఈఎస్ ఆర్ 2025 మ్యాపింగ్ విషయంలో వెనుకబడడానికి కారణం ఆ గ్రామంలో గ్రామ పంచాయతీ సెక్రెటరీ ద్వారా గాని జిపిఓ ద్వారా గాని – మిగతా3లో..

## బీసీ కులాల గణన చేపట్టాలి

**బీసీ జాగృతి సేన రాష్ట్ర అధ్యక్షుడు కృష్ణ యాదవ్**



మాట్లాడుతున్న కృష్ణయాదవ్

**జడ్చర్ల, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త:** దేశ జనాభా గణనలో బీసీ కులాల గణన చేపట్టాలని బీసీ జాగృతి సేన రాష్ట్ర అధ్యక్షులు బూర్గుపల్లి కృష్ణ యాదవ్ డిమాండ్ చేశారు. జడ్చర్ల పట్టణంలోని మండల విద్యా వనరుల కేంద్రం ఆవరణలో ముఖ్య నాయకుల సమావేశంలో కృష్ణ యాదవ్ మాట్లాడుతూ దేశ జనాభా గణనలో బీసీ కులాల గణన చేపడతామని హామీ ఇచ్చిన కేంద్ర ప్రభుత్వం ఏప్రిల్ నెల నుండి ప్రారంభించనున్న దేశ జనాభా గణన కాలమ్‌లో ఓబీసీ కాలమ్ ఏర్పాటు చేయకుండా కేంద్ర ప్రభుత్వం బీసీలను మరోమారు దగా చేయాలన్న కుట్ర పన్నిందనడానికి నిదర్శనమని అన్నారు. చట్టసభలలో బీసీలకు రిజర్వేషన్లు కల్పించేలా పార్లమెంట్ సమావేశం లో రాష్ట్ర పార్లమెంట్ సభ్యులందరు కేంద్ర ప్రభుత్వం పై వత్తిడి తేవాలని కోరారు. కార్యక్రమంలో బీసీ జాగృతి సేన నియోజకవర్గం అధ్యక్షులు బొల్లెమోని నిరంజన్, మండల అధ్యక్షులు గొడుగు నర్సిములు, కార్మిక విభాగం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు సురభి విజయ్ కుమార్, మండల కార్యదర్శి చెన్నయ్య, పట్టణ ప్రధాన కార్యదర్శి వెంకటేష్, శేఖర్ ముదిరాజ్, చాపల శ్రీనివాస్ పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వంలోనే మహిళలకు ప్రాధాన్యత

**పెనిమిళ్ళ గ్రామ సర్పంచ్ శ్రీలత విజేందర్ రెడ్డి**



పెనిమిళ్ళ లో మహిళా సమాఖ్య భవనానికి భూమి పూజ

**ఉప్పునుంతల, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త :** రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి తెలంగాణ రాష్ట్రంలో మహిళలను కోటీశ్వరులను చేయాలనే లక్ష్యంతో గ్రామ పంచాయతీ పరిధిలో గ్రామ మహిళా సమైక్య భవనానికి నిధులు మంజూరు చేయించారు. అందులో భాగంగానే గురువారం మండలంలోని పెనిమిళ్ళ గ్రామ సర్పంచ్ మెడసాని శ్రీలత విజేందర్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించి, భవన నిర్మాణ పనులకు భూమి పూజ చేశారు. మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద, పంచాయతీరాజ్ శాఖ పర్యవేక్షణలో భవన నిర్మాణం చేపట్టినట్లు ఆమె పేర్కొన్నారు. ఈ భూమి పూజ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మేడసాని శ్రీలత విజేందర్ రెడ్డి, పంచాయతీ రాజ్ ఎఇ మహేష్, పంచాయతీ కార్యదర్శి,ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## సరోజిని నాయుడు జయంతిని ఇంగ్లీష్ భాషా దినోత్సవంగా నిర్వహించాలి

**ఉప్పునుంతల,ఫిబ్రవరి5 ప్రభాతవార్త :** సరోజిని నాయుడు జయంతిని ఫిబ్రవరి 13 రాష్ట్రవ్యాప్తంగా ఇంగ్లీష్ లాంగ్వేజ్‌డేగా నిర్వహించాలని తెలంగాణ ఆదేశాలు జారీ చేసింది. ఈ మేరకు రాష్ట్ర విద్యా శాఖ ఉన్నతాధికారుల ఉత్తర్వులు విడుదల చేశారు.ఈ సందర్భంగా స్థానిక సంస్థలు, ప్రభుత్వ, కేజీబీవీ, మోడల్ పాఠశాలలు, రెసిడెన్షియల్ విద్యాసంస్థలలో పాఠశాల స్థాయిలో వ్యాస రచన, వక్తృత్వం వంటి పోటీలు నిర్వహించాలని సూచించారు. అలాగే కథారచన, కవిత్వ రచన, పోస్టర్ తయారీ వంటి సృజనాత్మక వర్క్‌షాపులు చేపట్టాలని తెలిపారు.6వ తరగతి నుంచి 10వ తరగతి వరకు విద్యార్థులకు అనుగుణంగా పాఠ్యాభ్యాస ఫలితాలకు సరిపడే అంశాలను ఎంపిక చేసి కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. ఇంగ్లీష్ భాషకు ఉన్న గ్లోబల్, సాంస్కృతిక ప్రాధాన్యతను విద్యార్థులకు తెలియజేయడమే ఈ కార్యక్రమాల ప్రధాన ఉద్దేశ్యమని పేర్కొన్నారు.

## కృష్ణయ్యకు మెరుగైన వైద్యం అందించాలి

**బాధిత కుటుంబానికి అండగా నిలిచిన మాజీ ఎంపిటిసి రాజిరెడ్డి**

**కోయిలకొండ ఫిబ్రవరి 5,ప్రభాతవావార్త:** మండలం కొత్లాబాద్ గ్రామానికి చెందిన కే కృష్ణయ్య అనారోగ్యంతో బాధపడుతూ జిల్లాకేంద్రంలో ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. కృష్ణయ్య ఆరోగ్యం బాగు పడకపోవడంతో ఆస్పత్రి వైద్యులు హైదరాబాద్‌కు తీసుకెళ్లాలని బాధిత కుటుంబానికి సూచించడంతో కుటుంబ సభ్యులు గురువారం గ్రామానికి చెందిన మాజీ ఎంపిటిసి రాజిరెడ్డిని ఆశ్రయించారు.దీంతో మాజీ ఎంపిటిసి రాజిరెడ్డి వెంటనే స్పందించి హైదరాబాదులోని ఉస్మానియా ఆసుపత్రిలో చేర్పించి అక్కడి వైద్యాధికారులతో మాట్లా డి కృష్ణయ్యకు మెరుగైన వైద్యం అందించాలని అందుకు కావాల్సిన ఏర్పాట్లు చేయాలని ఆయన వైద్య అధికారులకు సూచించారు. కృష్ణయ్యకు వైద్య చికిత్సలు నిర్వహించేందుకు వైద్యాధికారులు ఏర్పాటు చేశారు. దీంతో మాజీ ఎంపిటిసి కుటుంబ సభ్యులను కలసి ధైర్యం చెప్పి అందుకు తగ్గ ఏర్పాట్లు చూసుకుంటానన్నారు. గ్రామంలో ఎవరికి ఎలాంటి ఆపద వచ్చిన స్పందించి ఆదుకుంటానన్నారు.

## సిబ్బంది బకాయిలు వెంటనే చెల్లించాలి

**సిఐటియు అనుబంధ సంఘ నాయకులు డిమాండ్**



ఎంపిఓ కు సమ్మె నోటీసు అందజేస్తున్న గ్రామపంచాయతీ సిబ్బంది

**ఉప్పునుంతల, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త :** గ్రామపంచాయతీ సిబ్బంది బకాయిలు వెంటనే చెల్లించాలని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక గుర్తింపు కార్డులను అందజేయాలని తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ వర్కర్స్ యూనియన్ సిఐటియు నాయకులు డిమాండ్ చేశారు. ఈనెల 12 న జరుగు దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని కోరారు. నాలుగు లేబర్ కార్డులను రద్దు చేయాలని, మోడీ ప్రభుత్వం పేదలకు అన్యాయం చేసే చట్టాన్ని వెంటనే రద్దు చేయాలని, సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలంటూ డిమాండ్ చేస్తూ, సమ్మె నోటీసును మండల పంచాయతీ అధికారి వెంకటేశ్వర్లు కు వినతి పత్రం అందజేశారు. వినతిపత్రం అందజేసిన వారిలో సిఐటియు మండల కార్యదర్శి చింతల నాగరాజు, గ్రామపంచాయతీ కార్మికులు బొల్లు భీమయ్య, కృష్ణారెడ్డి, ముత్యాలమ్మ, నవనీత, లక్ష్మమ్మ ఉన్నారు.

## అభివృద్ధిని చూసి కాంగ్రెస్ పార్టీలో చేరిక




పార్టీలో చేరిన వారికి కండువా వేసి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే

**దేవరకద్ర,ఫిబ్రవరి 5 ప్రభాతవార్త:** దేవరకద్ర మండలం అడవి అజిలాపూర్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్, బిజెపి పార్టీ నాయకులు గురువారం దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. అడవి అజిలాపూర్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్, బిజెపి పార్టీ నాయకులు గురకొండ ఆంజనేయులు,కోన రాజు, యాదయ్య, కావాటి శ్రీహరి, గూర కొండ రవి, జానంపేట తిరుపతయ్య, దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి సాధారంగా ఆహ్వానించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే జిఎంఆర్ చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో దేవరకద్ర మండల అధ్యక్షులు అంజిల్ రెడ్డి,కాంగ్రెస్ కార్యకర్తలు, ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఆటోవాలా హామీలపై స్పష్టత ఇవ్వాలి



మాట్లాడుతున్న రాష్ట్ర అధ్యక్షుడు రవికుమార్

**మహబూబ్‌నగర్‌టౌన్, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త :** ఆటోలకి ఇచ్చిన హామీలపై స్పష్టత నివ్వాలని, నెల నెలకు రూ.12 వేలు, ఆటో సంక్షేమ బోర్డు, ఆటో భీమాను వెంటనే ఏర్పాటు చేయాలని రాష్ట్ర ఆటో యూనియన్ల జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు మంద రవికుమార్ డిమాండ్ చేశారు. మహబూబ్‌నగర్ ఆటో యూనియన్ నాయకులు రాజు అధ్యక్షతన రైల్వే స్టేషన్ ఆవరణలో గురువారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం రాష్ట్రంలో జరుగుతున్న మున్సిపల్ ఎన్నికల్లో ముఖ్యమంత్రి ప్రధాన ప్రతిపక్షమైన బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రామ్ చందర్ రావు ఆటో సమస్యలపై ఇంతవరకు మాట్లాడలేదని తక్షణమే బిజెపి స్టాండ్ కూడా తెలియజేయాలని డిమాండ్ చేశారు. ఇంకా ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సాయిలు, పజిల్ భాయ్, శ్యాంసుందర్, నక్కరాజు, నరేష్, తిరుపతయ్య, వడ్డె రాజు, గొల్ల రాజు, ఆంజనేయులు, కదలయ్య, గోపాల్, లక్ష్మణ్, వెంకటయ్య, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## మహిమాన్విత హరిమాయల

# మునిరంగస్వామి

- వారం రోజుల పాటు బ్రహోత్సవాలు
- 6న స్వామివారి ఆలయ ప్రవేశం,ఆభరణాల ఊరేగింపు
- మునిరంగస్వామి 7న తేరు (రథోత్సవం)
- 8న శకటోత్సవాలు(ఎద్దులబండ్ల ప్రదర్శన)
- 9న పుట్టసేవ,కల్యాణోత్సవం,12న అపబృత సేవ
- నేటి నుంచి భూత్పూర్ మునప్ప జాతర





శ్రీశ్రీశ్రీ మునిరంగస్వామి కోవెల (ఇన్‌సెట్లో) ఆలయంలో కొలువుధీరిన మునిరంగస్వామి

**భూత్పూర్,ఫిబ్రవరి 5,ప్రభాతవార్త :** భూత్పూర్ పట్టణ కేంద్రంలో వెలసిన ఆరు శతాబ్దాల కాలంనాటి హరిమాయల స్వామి శ్రీశ్రీశ్రీ మునిరంగస్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు శుక్రవారం నుంచి ఆరంభం కానున్నాయి.వారం రోజు పాటు జరిగే ఈ జాతర మహోత్సవాలకు భూత్పూర్‌తో పాటు చుట్టుప్రక్కల గ్రామాలు,జిల్లాల నుంచి భక్తులు తండోపతండాలుగా తరలివస్తారు.జాతీయ,రాష్ట్ర,అందర్‌జిల్లాల రోడ్లకు కూడలిగా ఉన్న భూత్పూర్ మునిరంగస్వామి బ్రహోత్సవాలకు వేల సంఖ్యలో భక్తులు వచ్చి స్వామివారి దర్శనం చేసుకుని బ్రహ్మోత్సవాల్లో పాలు పంచుకుంటారు.ప్రతీ ఏటా మాఘ మాస శుద్ధ పంచమి రోజున ఆరంభమై ఏకాదశి వరకు ఏడు రోజుల పాటు జాతర ఉత్సవాలు జరుగుతాయి.మాఘపౌర్ణమి ఐదో రోజున అంటే ఫిబ్రవరి 6న స్వామివారి ఆభరణాలు,ఉత్సవమూర్తుల భారీ ఊరేగింపు ఆలయ ప్రవేశం,ఆరో రోజున అంటే ఫిబ్రవరి 7న స్వామివారి రథోత్సవం(తేరు),ఏడోరోజు అంటే ఫిబ్రవరి 8న శకటోత్సవం(ఎద్దులబండ్ల ప్రదర్శన), ఎనిమిదో రోజున అంటే ఫిబ్రవరి 9న పుట్టసేవ,స్వామివారి కల్యాణోత్సవం,తొమ్మిదో రోజు అంటే ఫిబ్రవరి 10న స్వామివారి ప్రత్యేక పూజ కార్యక్రమాలు,తైలల నైవేద్యాలు, పదోరోజు అంటే ఫిబ్రవరి 11న స్వామివారి పల్లకి సేవ,పదకొండో రోజు అంటే ఫిబ్రవరి12న అపబృత సేవ జాతర ముగింపు కార్యక్రమాలు,ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు.



మునిరంగస్వామి తన మహిమలతో ప్రజల్ని సన్మార్గంలో నడిపేందుకు కృషిచేశారు.సాక్షాత్తు వైకుంఠవాసుడు శ్రీమన్నారాయణుడే హరిదాసుడిగా నిమ్న కులంలో జన్మనెత్తి నాటి యుగంలోనే సర్వమతాల సారాంశమొక్కటేనని చాటేందుకు మాల సామాజిక కుటుంబంలో అచ్చమ్మ గర్భవాసంలో జన్మించారు.పుట్టుకతోనే మాయలు చూపి అజ్ఞానంలో కాలం గడిపే సామాన్య జనానికి వెలుగును ప్రసాదించి వారిని సన్మార్గంలో నడిపించారు.మొల్దకల్‌లో తన బాల్యాన్ని గడిపిన ఏటిగడ్డ ప్రాంతంలో తన బాల్యజీవితాన్ని గడిపి మహిమలు ప్రదర్శించారు.మునిరంగస్వామి.నల్లారెడ్డి వద్ద పశువుల కాపరిగా చేరి వారి మెప్పును పొంది మహిమళు ప్రదర్శించగా నల్లారెడ్డి ఇతర రెడ్డిరాజులు మునిరంగడి మహిమలకు ముగ్ధులై మునిరంగడి బాటనే నడిచారట.మునిరంగడి మహిమలు తెల్సుకున్న నల్లారెడ్డి మునిరంగడి శిష్యుడిగా చేరి మునిరంగడిని అనుసరించి తరించాడని చారిత్రక ఆధారాల ద్వారా తెలుస్తోంది.మొల్దకల్ నుంచి బుద్దాపురం(నేటి భూత్పూర్) వరకు మునిరంగడి మహిమలు తెలిసి మునిరంగస్వామిని భూత్పూర్‌వాసులు తమ గ్రామ దేవుడిగా కొలుస్తున్నారు.వందల ఏళ్ల క్రితం కేవలం రెండు రోజులు జరిపే మునప్ప జాతర నేడు దినదిన ప్రవర్ధమానమై వారం పదిరోజులు నిర్విరామంగా సాగుతోంది.

## ప్రభుత్వ పాఠశాల నుంచే డాక్టర్ అయ్యా

**పిఎం శ్రీ విద్యార్థులకు స్ఫూర్తినిచ్చిన డా.రమ్య**




ఉప్పునుంతల హైస్కూల్ లో విద్యార్థులకు కెరీర్ గైడ్స్ అందజేస్తున్న వైద్యురాలు డా. రమ్య

**ఉప్పునుంతల , ఫిబ్రవరి 5 ప్రభాతవార్త :** మండల కేంద్రమైన ఉప్పునుంతల పియంశ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని గురువారం రోల్ మోడల్, కెరీర్ గైడెన్స్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకున్న విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను సాధించగలరనే ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించే విధంగా సదస్సులో విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం పి ఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెచ్ఎం జటప్రోలు శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన అవగాహన సదస్సు కు పాఠశాల పూర్వ విద్యార్థిని, ప్రముఖ వైద్యురాలు డాక్టర్ రమ్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు .ఈ సందర్భంగా ఆమె విద్యార్థులకు విలువైన సూచనలు, సలహాలు అందించారు. తాను ఉప్పునుంతల పాఠశాలలో విద్యాభ్యాసం చేసి నేడు వైద్యురాలిగా స్థిరపడిన విషయాన్ని గుర్తు చేస్తూ, లక్ష్యం పట్ల పట్టుదల, కష్టపడి చదివే తత్వం ఉంటే ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు ఏ రంగంలోనైనా విజయం సాధించగలరని విద్యార్థుల్లో నమ్మకం నింపారు.పదవ తరగతి తర్వాత విద్యార్థులకు అందుబాటులో ఉన్న ఇంటర్మీడియట్, పాలిటెక్నిక్, డిప్లొమా, ఐటీఐ, వైద్య, ఇంజినీరింగ్ తదితర ఉన్నత విద్యా అవకాశాలపై సమగ్రంగా వివరించారు. కెరీర్ ఎంపికలో ఆసక్తి, సామర్థ్యాన్ని గుర్తించి ముందడుగు వేయాలని సూచించారు.అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ డా. రమ్య తమ పాఠశాల నుంచే ఎదిగిన ఆదర్శ వ్యక్తిగా విద్యార్థులకు స్ఫూర్తిగా నిలుస్తున్నారని పేర్కొన్నారు. ఆమెను ఆదర్శంగా తీసుకుని విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమాన్ని క్లబ్ టీచర్ శ్రీనివాసులు సమన్వయం చేస్తూ, విద్యార్థులకు కెరీర్ ప్లానింగ్, లక్ష్య నిర్ధారణపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పిఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రాజస్వ ప్రధానోపాధ్యాయులు జటప్రోలు శ్రీనివాస్ రెడ్డి, గ్రామ సర్పంచ్ చింత గాళ్ళ శ్రీనివాసులు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కట్ట అనంతరెడ్డి, ఉపాధ్యాయులు నీలం శ్రీధర్, పోకల సతీష్, శ్యాంసుందర్ గౌడు, చంద్రశేఖర్, అజ్మతుల్లా, కల్పన, విద్యార్థులు పాల్గొన్నారు. తమ పాఠశాలలో చదువుకున్న విద్యార్థిని నేడు డాక్టర్‌గా చూడటం పట్ల ఉపాధ్యాయులు ప్రత్యేకంగా అభినందించారు. ఈ అవగాహన సదస్సులో విద్యార్థులకు ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడంతో పాటు భవిష్యత్ లక్ష్యాల పై స్పష్టతను కల్పించిందని నిర్వాహకులు తెలిపారు. అనంతరం పాఠశాల పూర్వ విద్యార్థిని డాక్టర్ రమ్య, గ్రామ సర్పంచ్ చింత గాళ్ళ శ్రీనివాసులు ను పాఠశాల ఉపాధ్యాయ బృందం శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు.

## నీ మొసలి కన్నీళ్లను ఇక నమ్మరు..

**పదేండ్లలో గొల్లబండ తండాను పట్టించుకోలే**

**ఈ తండా బాధ్యత నాది**

**11వ డివిజన్ అభ్యర్థి మారేపల్లి సురేందర్ రెడ్డి**

**మహబూబ్‌నగర్ టౌన్, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త:** గత పదేండ్లు బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉంటే గొల్ల బండ తండాను కనీసం పట్టించుకోలేదని, రోడ్లు డ్రైనేజీలు లేక ఇండ్లు శిథిలావస్థలోకు చేరి ప్రజలు 20 ఏళ్ల వెనుకబాటుతనాన్ని అనుభవిస్తున్నారని 11వ డివిజన్ కాంగ్రెస్ అభ్యర్థి మారేపల్లి సురేందర్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. మహబూబ్‌నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 11వ వార్డు గొల్లబండ తండాలో ఆయన పర్యటించి అక్కడ సమస్యలను తెలుసుకున్నారు. మాజీమంత్రి శ్రీనివాస్ గౌడ్ ట్యాంకు బండు మీద మొసలి కన్నీళ్లు కారిస్తే జనాలు నమ్మే పరిస్థితిలో లేరన్నారు. పదేళ్లు పదవిని దర్జాగా అనుభవించి, మంత్రి గా ఉండి ఫార్మ్ హౌస్ కట్టుకోవడం తప్ప తండాకు ఏం చేసారో చెప్పాలన్నారు. ఇకమీదట ఈ వార్డు బాధ్యత తనదని, గొల్లబండ తండాలో అభివృద్ధి అంటే ఏంటో చూపిస్తానని హామీ ఇచ్చారు. తన వార్డు ఒక్కటే కాదు మహబూబ్‌నగర్ కార్పొరేషన్‌లోని 60 వార్డుల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించా లని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కానుకగా ఇద్దామని పేర్కొన్నారు. పాలమూరు బిడ్డ సీఎం గా ఉండడం తమ అదృష్టమని, నిధులకు ఎలాంటి కొదవలేదని, ఇక్కడ నియోజకవర్గంలో అత్యంత నిజాయితీపరుడు యెన్నం శ్రీనివాస్ రెడ్డి ఎమ్మెల్యేగా ఉండడం కూడా అందరం సంతోషించాల్సిన విషయం అన్నారు. మహిళలకు ఉచిత బస్సు, రూ. 500కే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల ఉచిత కరెంటు, రైతు భరోసా లాంటి ఎన్నో పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డ రెండేళ్లలోనే ప్రతి ఇంటికి ఏదో ఒక రూపంలో చేర్చిందని పేర్కొన్నారు.

## పశుసంవర్ధక సేవలను రైతులు ఉపయోగించుకోవాలి



పశువులకు రోగ నిరోధక శక్తిని పెంచే మందుల పంపిణీ దృశ్యం

**నవాబుపేట, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త :** పశుపోషకులకు పశువుల వైద్యసేవలు మరింత చేరువ చేయాలనే ఉద్దేశంతో ఎంపిక చేయబడిన గ్రామాలలో పశు ఆరోగ్య శిబిరాలు నిర్వహించి వాటికి సంబంధించిన పశువులకు రోగ నిరోధక శక్తిని పెంచే మందులు పంపిణీ చేసి అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నట్లు జిల్లా పశు వైద్యాధికారులు మధుసూదన్‌గౌడ్ తెలిపారు.గురువారం మండల పరిధిలోని కొండాపూర్‌లో పశువులకు గర్భకోశ సంబంధిత వ్యాధులకు గర్భస్థ నిర్ధారణ పరీక్షలు చేసి పశువుల రైతులకు మందులు పంపిణీ చేసి టీకాలు వేయించారు. సర్పంచ్ కొత్త గొల్ల రాఘవేందర్ కొండాపూర్ గ్రామంలో పశువులకు వ్యాధి నిరోధక శక్తి కోసం టీకాల మందు వేయడం జరిగింది. వెటర్నరీ డిస్పెన్సరీలు, మండల పరిధిలో ఎంపిక చేసిన గ్రామాల్లో ఈ శిబిరాలు జరుగుతాయని తెలియజేశారు. ప్రతి పాడి పశుపోషక రైతులుఈ శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా జిల్లా పశువైద్యాధికారులు మాట్లాడుతూ పశువులకు టీకాల మందులు ప్రతి రైతు ఉపయోగించుకోవాలని రైతులను ఉద్దేశించి మాట్లాడడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా మండల అనిమల్ హస్బెండ్రీ పశువైద్యాధికారులు అరుణ్ ఆఫీసర్ డా.మధుసూదన్ గౌడ్, గ్రామ సర్పంచ్ రాఘవేందర్, ఉపసర్పంచ్ బాలరాజు, మండల పశు వైద్యాధికారి అరుణ్ కుమార్ రెడ్డి, ఎల్ఎస్ఏ రమేష్, రాజశేఖర్, సి.రమేష్, గోపాలమిత్ర వెంకటయ్య, తరుణ్, చెన్నయ్య, మాజీ సర్పంచ్ దొంగల యాదయ్య, మాజీ సర్పంచ్ బాలకృష్ణయ్య, పసుపుల కృష్ణయ్య, గ్రామ వార్డు మెంబర్లు గూళ్ల యాదయ్య, వడ్డే శేఖర్, గ్రామ నాయకులు మాదాస్ కృష్ణయ్య, వెటర్నరీ సిబ్బంది రాజు, కోస్గి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## యూరియా ఆప్‌పై రైతులకు అవగాహన



యూరియా నిల్వలను తనిఖీ చేస్తున్న దృశ్యం

**దేవరకద్ర,ఫిబ్రవరి5 ప్రభాతవార్త:** దేవరకద్ర మండల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంను గురువారం జిల్లా వ్యవసాయ అధికారి బి. వెంకటేష్ మండల వ్యవసాయ అధికారితో కలిసి సందర్శించారు. ఈసందర్భంగా ఆయ రైతులకు పలుసూచనలు చేశారు.జిల్లాలో యూరియా విక్రయం ఫర్టిలైజర్ బుకింగ్ యాప్ ద్వారానే జరుగుతున్నదని తెలిపారు. యూరియా కొనుగోలు చేయవలసిన రైతు గూగుల్ ప్లేస్టోర్ నుండి యూరియా బుకింగ్ యాప్‌ను డౌన్లోడ్ చేసుకొని మీ యొక్క మొబైల్ నెంబర్‌తో లాగిన్ అయి, మీ యొక్క పట్టాదారు పాసు పుస్తకం ఎంటర్ చేసి వచ్చిన ఓటిపి ద్వారా ఈ సీజన్‌లో రైతులు వేయబోయే పంట వివరాలను నమోదు చేస్తే సీజన్ కు సంబంధించిన యూరియా ఎలిజిబులిటీ రైతు కు చూపించడం జరుగుతుందని అన్నారు. తదనంతరం రైతు ఫర్టిలైజర్ బుకింగ్ ఆప్షన్ ఎంటర్ చేసిన యెడల జిల్లాలో ఎక్కడ యూరియా అందుబాటులో ఉన్నది అనేది రైతు కు కనిపించడం జరుగుతుంది. రైతు తనకు అందుబాటులో ఉన్న మండలం డీలర్ ను ఎంచుకుని బుక్ చేసుకునే సదుపాయం కలదు. ప్రభుత్వం ఈ యాప్ అందుబాటులో కి తేవడం వలన ఎరువుల దుకాణం దగ్గర రైతులు బారులు తీరే పరిస్థితి కానీ, యూరియా దొరకక రైతులు వెనుదిరిగి పరిస్థితి కానీ అలాగే రైతులు యూరియా కోసం తమ సమయం వృధా కాకుండా ఇంటి వద్ద నుండే బుక్ చేసుకొని 24 గంటల వ్యవధిలో కొనుగోలు చేసుకునే అవకాశం కల్పించిందని రైతులకు వివరించారు. తదనంతరం జిల్లా వ్యవసాయ అధికారి వెంకటేష్ మాట్లాడుతూ యాప్ ద్వారా మొదలు పెట్టిన రోజు నుంచి ఇప్పటి వరకు మహబూబ్ నగర్ జిల్లాలో 63,430 మంది రైతులు 230471 యూరియా బస్తాలను బుక్ చేసుకొని కొనుగోలు చేయడం జరిగిందని వెల్లడించారు . అలాగే గురువారం నాటికి (తేదీ 05022026) 11892 యూరియా బస్తాలు ఇంకను రైతులకు బుక్ చేసుకోవడానికి వీలుగా అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో అగ్రికల్చర్ ఏవో రాజేందర్ అగర్వాల్ తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టర్‌ను కలిసిన ఎస్సీ కార్పొరేషన్ ఈడి



**వనపర్తి, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త :** వనపర్తి జిల్లా ఎస్సీ కార్పొరేషన్ ఈడీగా గురువారం బాధ్యతలు చేపట్టిన ఎండి సిరాజుద్దీన్ జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. వనపర్తిలోనే అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ గా విధులు నిర్వహిస్తున్న ఎండి సిరాజు ద్దీన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ గా అదనపు బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఇరువురు కార్యాలయంలోని వివిధ అంశాల గురించి చర్చించారు.

## టెట్‌పై ఢిల్లీలో జాక్టో ధర్నాకు ఎస్‌టియు టిఎస్ ఉపాధ్యాయులు



ఢిల్లీలో జరిగిన ధర్నా కు వెళ్ళిన ఎస్‌టియు టిఎస్ ఉపాధ్యాయులు

**ఉప్పునుంతల, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త :** టెట్‌పై ఢిల్లీలోని జంతర్‌మంతర్‌లో జరిగిన ధర్నాకు ఎస్ టియుటిఎస్ ఉపాధ్యాయులు భారీ సంఖ్యలో తరలి వెళ్ళినట్లు ఎస్‌టియు టిఎస్ జిల్లా అధ్యక్షులు కొత్త శ్రీధర్‌రావు తెలిపారు. ఎస్‌టియు టిఎస్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు వి.హనుమంత్ రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు కె. రమేష్, రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి పోల్ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి అనిల్ కుమార్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు కొత్త శ్రీధర్ రావు, మురళి, జిల్లా ఉపాధ్యక్షులు కర్ణాకర్ రెడ్డి తో పాటు అన్ని మండలాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు భారీ సంఖ్యలో తరలి వెళ్లారు.

## చురుకుగా సాగుతున్న రోడ్డు పనులు



ఉప్పునుంతల కొత్త రాంనగర్ కు జరుగుతున్న రోడ్డు మరమ్మతు పనులు

**ఉప్పునుంతల, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త :** 2025,26 సంవత్సరం భారీ వర్షాలకు దెబ్బతిన్న రోడ్లకు తాత్కాలిక మరమ్మతులు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు పంచాయతీరాజ్ ప్రజల నుంచి దెబ్బతిన్న రోడ్లకు సత్వరమే మరమ్మతు పనులు చేపట్టాలని ఎస్‌డిఆర్ఎఫ్ కింద నిధులుమంజూరు అయ్యాయి. మండల కేంద్రమైన ఉప్పునుంతల నుంచి ఉప్పునుంతల గ్రామ పంచాయతీ శివారు గ్రామమైన కొత్త రాంనగర్ వరకు తాత్కా లిక మరమ్మతుల కోసం రూ.2లక్షల 60వేల వ్యయంతో రోడ్డు పనులు చేపట్టారు. అట్టి పనులు చురుకుగా సాగుతున్నాయి. దీంతో ఈ మార్గం గుండా వెళ్లే వారికి తాత్కాలికంగా రాకపోక లకు అంతరాయం లేకుండా ఉంది, కానీ శాశ్వతంగా బి టి రోడ్డు మార్గం ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.

## అక్షరాస్యత అవగాహన సదస్సు




అక్షరాస్యతపై అవగాహన సదస్సు నిర్వహిస్తున్న దృశ్యం

**నవాబుపేట,ఫిబ్రవరి 5 ప్రభాతవార్త :** మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో గురువారం విద్యార్థులకు ఆర్థిక లావాదేవీలపై పాఠశాల ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు.బ్యాంకులో జమచేసుకునే విద్యార్థులు డబ్బులు తీసుకొనే పద్ధతి ఓచర్ రాసే విధానాన్ని విద్యార్థులకు క్లుప్తంగా వివరించారు. ఆన్‌లైన్ ద్వారా డబ్బులు పంపించు విధానాన్ని తెలియజేశారు. ఆన్‌లైన్ మోసాలపై అవగాహన విద్యార్థులకు కల్పించారు.ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీధర్, అనురాధ, కవిత, వెంకట్ రెడ్డి, రాధాకృష్ణ, కృష్ణారెడ్డి, శంకర్, లక్ష్మణ్, సాయి విద్యార్థులు పాల్గొన్నారు.

## జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన దేవరకద్ర ఎమ్మెల్యే జీఎంఆర్

**దేవరకద్ర,ఫిబ్రవరి 5 ప్రభాతవార్త:** దేవరకద్ర పట్టణానికి చెందిన పద్మ (మీసేవ) కు దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా గురువారం దేవరకద్ర పట్టణంలోని మీ సేవ పద్మకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపి, నిండు నూరేళ్ల సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకుంటూ, శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో లక్షీ ్మ కాంత్ రెడ్డి, గోవర్ధన్ రెడ్డి, ఫరూఖ్ అలీ,వర్మ ,కోన రాజశేఖర్, పూర్ణిత, ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# దేవరకద్ర మున్సిపల్ అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం

■ దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి


మాట్లాడుతున్న ఎమ్మెల్యే జిఎంఆర్


ప్రజలకు అభివాదం చేస్తున్న ఎమ్మెల్యే జిఎంఆర్

**దేవరకద్ర,ఫిబ్రవరి 5 ప్రభాతవార్త:** అధికార పార్టీకి ఓటేసి అభివృద్ధికి బాటలు వేద్దాం అని, దేవరకద్ర మున్సిపల్ అభివృద్ధి చెందాలంటే అది కాంగ్రెస్ పార్టీ తోనే సాధ్యమని దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి అన్నారు. దేవరకద్ర మున్సిపాలిటీ కేంద్రంలో మున్సిపాలిటీ ఎన్నికల ప్రచారంలో భాగంగా విస్తృతంగా పర్యటించి, కాంగ్రెస్ పార్టీ హస్తం గుర్తుపై ఓటు వేసి, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరిన దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ గత పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో దేవరకద్ర పట్టణ అభివృద్ధిని పట్టించుకోలేదని, కమిషన్లు వచ్చే పనులు తప్ప, ప్రజలకు ఉపయోగపడే పనులను చేయలేదని, అండర్పాస్ నిర్మించాల్సిన చోట ఫ్లైఓవర్ నిర్మించి, దేవరకద్రను రెండుగా చీల్చారని,గత ప్రభుత్వ తీరుపై మండిపడ్డారు. గత ప్రభుత్వం పదేళ్లుగా అధికారంలో ఉండి దేవరకద్ర నియోజకవర్గ కేంద్రంలో ఒక్క డిగ్రీ కాలేజ్‌ను తీసుకురాలేదని, హాస్పిటల్ ను నిర్మించలేదని ,కోర్టును ఏర్పాటు చేయలేదని, దేవరకద్ర పట్టణాన్నిమున్సిపాలిటీగా గుర్తించలేదని, గత ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే దేవరకద్ర నియోజకవర్గ కేంద్రంలో డిగ్రీ కాలేజ్ ఏర్పాటు చేశామని, కాలేజ్ భవన్ నిర్మాణానికి ప్రభుత్వం ఇప్పటికే ఆరు కోట్ల నిధులు కేటాయించిందని,త్వరలో డిగ్రీ కాలేజ్ భవన నిర్మాణాన్ని చేపడుతామని అన్నారు. ఇప్పటికే వంద పడకల హాస్పటల్ నిర్మాణానికి శంకుస్థాపన చేశామని, పనులు ప్రారంభమయ్యాయని త్వరలో పనులు పూర్తి అవుతాయని, అదేవిధంగా తొందర్లోనే కోర్టు కార్యకలాపాలు మొదలవుతాయని అన్నారు. ఇంతే కాక ఇటీవల 25 కోట్ల నిధులతో వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసుకున్నామని, మొన్నటికి మొన్న అయిదు కోట్ల రూపాయల నిధులతో నూతన మున్సిపల్ ఆఫీస్ కు సంబంధించిన భవన నిర్మాణానికి భూమి పూజ చేశామని, దేవరకద్ర మున్సిపాలిటీని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామన్నారు. పదేండ్లు అధికారంలో ఉన్న బిఆర్ఎస్ ప్రభుత్వం దేవరకద్ర పటంలో ఒక్క డబుల్ బెడ్ రూమ్ ఇల్లు, ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదని, మన ప్రభుత్వం దేవరకద్ర పట్టణంలో మొదటి విడతలో 77 ఇందిరమ్మ ఇల్లు ఇచ్చామని, రేషన్ కార్డులు ఇచ్చామని అన్నారు. ఏప్రిల్ నెలలో రెండో విడత ఇందిరమ్మ ఇళ్లు ఇస్తామని తెలిపారు.గత పదేళ్ల పాలించిన కేసీఆర్ ప్రభుత్వం రూ.8లక్షల కోట్లరూపాయల అప్పులు చేసి తెలంగాణ ఆగం చేశారని,కేసీఆర్ చేసిన అప్పులకు మిత్తీలుకట్టుకుంటూ,కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఒక్కొక్కటిగా ఇచ్చిన హామీలను నెరవేరుస్తుందన్నారు. అందులో భాగంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 10లక్షల ఆరోగ్యశ్రీ, 500కే గ్యాస్ సిలిండర్,2వందల యూనిట్ల ఉచిత విద్యుత్, రేషన్ కార్డులు, ఇంది రమ్మ ఇల్లు, ఇస్తున్నామన్నారు. 2లక్షల రుణమాఫీ చేశామని దేశంలో ఎక్కడా లేనివిధంగా ఏడాదికి 13వేల కోట్లు వేచించి, రేషన్‌పై సన్నబియ్యం ఇస్తున్నామని తెలియజేశారు.దేవరకద్ర పట్టణం అభివృద్ధి చెందాలంటే అధికార కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని, అధికారపార్టీకి ఓటు వేసి, అభివృద్ధికి బాటలు వేద్దామని దేవరకద్ర ప్రజానీకానికిఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి పిలుపునిచ్చారు.కార్యక్రమంలో ఆర్గనైజేషన్ సెక్రటరీ అరవింద్‌కుమార్‌రెడ్డి, మాజీ చైర్పర్సన్ స్వర్ణ సుధాకర్‌రెడ్డి, దేవరకద్ర కౌన్సిలర్‌అభ్యర్థులు మరియు కౌకుంట్ల మండల అధ్యక్షులు రాఘవేందర్‌రెడ్డి, దేవరకద్ర మండల అధ్యక్షులు అంజిల్ రెడ్డి, జిల్లా ప్రధానకార్యదర్శి కిషన్‌రావు,గోవర్ధన్‌రెడ్డి,అంజన్‌కుమార్‌రెడ్డి,ఫారూక్ అలీ, ఇనాయత్‌అలీ, అర్జునచారి,లక్ష్మీకాంత్‌రెడ్డిఆదిహనుమంత్‌రెడ్డి,గుడిబండ అమరేశ్వర్‌రెడ్డి, గద్దె గూడెం పూర్ణిత, కోన రాజశేఖర్, గోపన్‌పల్లి శ్రీకాంత్ రెడ్డి, సురేందర్‌రెడ్డి, రాంబాబు, గోపన్‌పల్లి సర్పంచ్ బాల్‌రాజ్, ముచ్చింతల సర్పంచ్ వెంకటేశ్వర్ రెడ్డి, కౌకుంట్ల సర్పంచ్ నరేష్ కుమార్, వై.శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎంపిటిసి ఆంజనేయులు, వివిధ గ్రామాల ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కోయిలకొండలో కలెక్టర్ పర్యటన


సివిల్ ఆస్పత్రిలో గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్‌తో మాట్లాడుతున్న కలెక్టర్

**మొదటి పేజీ తరువాయి భాగం..**
అందుతున్న వైద్య సేవలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆరోగ్య కేంద్రంలో పనిచేస్తున్న వైద్య సిబ్బంది సంఖ్య, రోజువారీ ఓపీ వివరాలు, సంబంధిత రిజిస్టర్లను పరిశీలించారు. రిజిస్టర్లలో నమోదు సక్రమంగా నిర్వహించాలని లేనిపక్షంలో కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఆరోగ్య కేంద్రం శుభ్రతపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. రోజుకు ఎన్ని డెలివరీ లు జరుగుతున్నాయి, ఓపీకి ఎంత మంది రోగులు వస్తున్నారు, వారు ఏ సమస్యలతో వస్తున్నారు వంటి అంశాలను డాక్టర్లను అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రిలో మందులు సరిపడా ఉన్నాయా లేదా అని సిబ్బందిని ప్రశ్నించారు. ఈ సందర్భంగా అక్కడ ఉన్న సర్పంచ్ మాట్లాడుతూ మందుల కొరత ఉందని, డెలివరీ అనంతరం శిశువులకు టీకాలు వేయించేందుకు సబ్ సెంటర్‌కు వెళ్లడంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయని కలెక్టర్‌కు తెలియజేశారు. దీనిపై కలెక్టర్ స్పందిస్తూ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి తో మాట్లాడి వైద్య శాఖ సిబ్బంది శిశువులకు టీకాలు ఆసుపత్రి లోనే అందించాలని ఆదేశించారు.అనంతరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్, ఉపాధ్యాయులను ఎఫ్ఆర్ఎస్ యాప్ వినియోగం గురించి ప్రశ్నించారు.ఉపాధ్యాయులు, విద్యార్థులు బయోమెట్రిక్ విధానంలో హాజరు నమోదు చేస్తున్నారా లేదా అని అడిగి తెలుసుకున్నారు. మధ్యాహ్న భోజన పథకాన్ని తనిఖీ చేస్తూ, అక్షయపాత్ర భోజనం మెనూ ప్రకారం విద్యార్థులకు అందించాలని ఆదేశించారు. పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు విద్యార్థులతో కలిసి భోజనం చేయాలన్న కమిటీ నిర్ణయాన్ని ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నించారు. ఉపాధ్యాయులు విద్యతో పాటు మంచి అలవాట్లు కూడా విద్యార్థులకు నేర్పాలని సూచించారు.విద్యార్థులతో భోజనం నాణ్యతపై మాట్లాడగా, వారు భోజనం సరిగా లేదని తెలిపారు. దీని పై స్పందించిన కలెక్టర్, విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.తదుపరి తహసీల్దార్ కార్యాలయాన్ని సందర్శించిన జిల్లా కలెక్టర్, భూభారతి పెండింగ్ ఫైళ్లపై సమీక్ష నిర్వహించారు. పెండింగ్‌లోఉన్న ఫైళ్లను సత్వరమే పూర్తి చేయాలని అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో కోయిలకొండ తహసీల్దార్ రాజాగణేష్, సంబంధిత అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సుజాత ఆనంద్, ఉప సర్పంచ్ డి తిరుపతయ్య గౌడ్, వార్డు సభ్యులు ఎం రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

## న్యాయవాదులు చేసిన పాపం ఏమిటి ?

కేంద్ర ప్రభుత్వ న్యాయవాది రఘువీర్ యాదవ్


ధర్నా చేస్తున్న న్యాయవాదులు

**నారాయణపేట, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త :** మొహీనాబాద్‌కు చెందిన మహిళా న్యాయవాది స్వప్న దారుణ హత్యను ఖండిస్తూ నారాయణపేట బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులు కోర్టు విధులను బహిష్కరించి గేట్ వద్ద ధర్నా నిర్వహించారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడు దామోదర్ గౌడ్ అధ్యక్షతన ఈ నిరసన జరిగింది. ధర్నాలో పాల్గొన్న న్యాయవాదులు స్వప్న హత్యపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా న్యాయవాద పరిరక్షణ చట్టం అత్యవసరమని వారు పేర్కొన్నారు. మాజీ అధ్యక్షులు రాజేశ్వర్ గౌడ్, ప్రధాన కార్యదర్శి చెన్నారెడ్డి, కోశాధికారి కృష్ణగౌడ్, న్యాయవాది కె.నర్సింలు తదితరులు ప్రసంగించారు. కేంద్ర ప్రభుత్వ న్యాయవాది రఘువీర్ యాదవ్ మాట్లాడుతూ న్యాయవాదులు చేసిన పాపం ఏమిటి, వృత్తి ధర్మం నిర్వర్తించడమా?" అని ప్రశ్నించారు. వామన్‌రావు దంపతుల ఘటన నుంచి స్వప్న హత్య వరకు న్యాయవాదులపై వరుస దాడులు జరుగుతున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. న్యాయవాదుల రక్షణ కోసం ఉన్న అడ్వకేట్ ప్రొటెక్షన్ యాక్ట్ బిల్లు పెండింగ్‌లో ఉండటం బాధాకరమన్నారు. గతంలో ఇచ్చిన హామీలు ఉన్నప్పటికీ చట్టం అమలు కాకపోవడంపై రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.సీనియర్ న్యాయవాదులు ఉద్యమాన్ని మరింత తీవ్రతరం చేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్రవ్యాప్తంగా న్యాయవాద సంఘాలతో చర్చించి తుది పోరాటానికి సిద్ధమవుతున్నామని అధ్యక్షుడు దామోదర్‌గౌడ్ తెలిపారు.

## ఎరువుల దుకాణాల్లో అధికారుల తనిఖీలు


ఎరువుల దుకాణాల్లో రికార్డులు తనిఖీ చేస్తున్న వ్యవసాయ అధికారులు

**గద్వాల ఫిబ్రవరి 5, ప్రభాతవార్త:** పట్టణంలోని ఎరువుల దుకాణాల్లో జిల్లా వ్యవసాయ అధికారి వీరప్ప తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా దుకాణాల్లో ఎరువులకు సంబంధించిన స్టాక్ వివరాలను, రికార్డులను పరిశీలించారు. అనంతరం రైతులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ రైతుల ప్రయోజనాన్ని దృష్టిలో ఉంచుకొని రైతులకు యూరియా యాప్ రూపొందించడం జరిగిందని తెలిపారు. ప్రతి రైతు యూరియా యాప్ ను డౌన్ లోడ్ చేసుకుని యూరియా సంచులను బుక్ చేసుకోవాలని సూచించారు.దీంతోయూరియా సరఫరా పారదర్శకంగా పంపిణీ చేయుటకు సాధ్యం అవుతుందని తెలిపారు.యూరియా బుకింగ్ కొరకు ప్రతి షాప్‌లో ఒక టెక్నికల్ సిబ్బంది,లేదా వ్యవసాయ అధికారిని జత చేయడం జరిగిందన్నారు. యూరియాకు కొరత లేదని, రైతులందరూ ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకొని సహకరించాలని సూచించారు. ఈ తనిఖీలలు మండల వ్యవసాయ అధికారి ప్రతాప్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## చెరువులో పడి మహిళ మృతి

**బిజినేపల్లి, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త:** ఖానాపూర్ గ్రామానికి చెందిన దాగిళ్ళ లక్ష్మమ్మ (50) ప్రమాదవశాత్తు చెరువులో పడి మృతి చెందినట్లు గ్రామస్తులు తెలిపారు. గ్రామ సమీపంలోని పెద్ద చెరువు వద్ద బట్టలు ఉతికేందుకు వెళ్లిన లక్ష్మమ్మ ప్రమాదవశాత్తు చెరువులో నీట మునిగినట్లు కుటుంబీకులు తెలిపారు. అటుగా వెళ్లిన గ్రామస్తులు శవంగా తేలిన లక్ష్మమ్మను గుర్తించి కుటుంబీకులకు సమాచారం అందించారు. ఈ సంఘటన పై కుటుంబీకులు పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. మృతురాలికి భర్త నాగయ్య, ఇద్దరు కుమారులు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం



**వెల్దండ, ఫిబ్రవరి5 ప్రభాతవార్త:** వెల్దండ మండల కేంద్రానికి చెందిన పుట్ట యాదయ్య అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాద్‌లో చికిత్స పొందుతూ గురువారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ పార్టీ మాజీ అధ్యక్షులు కానుగుల జోగయ్య కన్యాకుమారి మృతుని కుటుంబాన్ని పరామర్శించి రూ.5వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించారు. అన్ని విధాలుగా అండగా ఉంటామని కుటుంబ సభ్యులకు భరోసా కల్పించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు చంద్రమోహన్ రెడ్డి, శ్రీనుగౌడ్, గణేష్‌తో పాటు తదితరులున్నారు.

## అంతర్జాతీయ స్థాయిలో రాణించాలన్నదే సీఎం కప్ పోటీలు

**వెల్దండ, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త:** మారుమూల ప్రాంతాల నుండి క్రీడాకారులను వెలికి తీసి అంతర్జాతీయ స్థాయిలో రాణించాలన్నది సీఎం కప్ పోటీల లక్ష్యమని ఎంపీడీవో సత్యపాల్ రెడ్డి అన్నారు. వెల్దండ మండల కేంద్రంలోని మోడల్ పాఠశాలలో గురువారం మండల స్థాయి సీఎం కప్ పోటీలను పాఠశాల ప్రిన్సిపల్ శ్రీధర్‌తో కలిసి ఎంపీడీఓ సత్యపాల్‌రెడ్డి, క్రీడాకారులను పరిచయం చేసుకొని క్రీడలను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ క్రీడల ద్వారా ఎంతో ఉజ్వల భవిష్యత్తు ఉందని, పాఠశాల స్థాయిలోనే క్రీడాకారులు అత్యున్నతంగా రాణించి జాతీయ అంతర్జాతీయ పోటీలలో పాల్గొనాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రవీందర్, పిఈటి విజయ, శోభారాణి, సుమత, సుధాకర్ రెడ్డి, రవీందర్ ఉన్నారు.

## యాప్ ద్వారా యూరియా బుకింగ్ చేసుకోవాలి


ఫర్టిలైజర్ దుకాణాన్ని తనిఖీ చేస్తున్న ఏవో కమల్ కుమార్

**బిజినేపల్లి, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త:** రైతులు ఫర్టిలైజర్ షాపుల వద్దకు వెళ్లకుండానే ఏ ఫోన్ నుంచైనా యూరియా బుక్ చేసుకోవడానికి ప్రత్యేకంగా యాప్ ను రూపొందించినట్లు ఏవోకమల్ కుమార్ తెలిపారు. మండల కేంద్రంలో యూరియా సరఫరా చేస్తున్న ఫర్టిలైజర్ దుకాణాలను గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఏవో కమల్‌కుమార్ మాట్లాడుతూ యాప్ ద్వారా యూరియా బుక్ చేసుకోవడానికి పట్టదారులతో పాటు కౌలు రైతులు, ఆర్వోఎస్ఆర్‌కు అవకాశం కల్పించిందన్నారు. ఈ యాప్‌లో రైతు ముందుగా తన ఫోన్ నెంబర్ అప్లోడ్ చేసి, తన ఫోన్ నెంబరుకు వచ్చిన ఓటీపీని ఎంటర్ చేయడంతో పాటు తనకు సంబంధించిన పట్టదారుపాస్ బుక్ నెంబర్ ఎంటర్ చేయగానే మరో ఓటీపీ వస్తుందని,ఓటీపీనిఎంటర్ చేయగానే రైతు పేరుతో ఎన్ని ఎకరాల భూమి ఉందో వివరాలతో పాటు పర్టిలైజర్ డీలర్ను ఎంపిక చేసుకునే అవకాశం ఉంటుందని చెప్పారు. పైగా సదరు డీలర్ వద్ద ఎన్ని బస్తాల యూరియా ఉందో కూడా వివరాలు ఉంటాయని బుకింగ్ కోడ్ రాగానే సంబంధిత డీలర్ వద్దకు వెళ్లి యూరియా కొనుగోలుచేయవచ్చు అన్నారు. ఎకరానికి రెండున్నర బస్తాలేవరికి ఎకరానికి రెండున్నర బస్తాలు, చెరుకు, మిరప, మొక్కజొన్న పంటలకు ఎకరానికి 5 బస్తాల వరకే బుక్ చేసుకోవడానికి లిమిట్ ఉంటుంది.అంతకు మించి బుక్ చేసుకోవడానికి వీలు లేదన్నారు. ఒకసారి బుకింగ్ చేసుకుంటే 24 గంటల్లో యూరియా తీసుకోవాల్సి ఉంటుంది. తీసుకోకుంటే బుకింగ్ రద్దు అవుతుంది. 15 రోజుల్లో మళ్లీ బుకింగ్ చేసుకోవచ్చు అన్నారు.అవసరమైన యూరియా ఒక్కసారే కాకుండా విడతల వారీగా బుకింగ్ చేసుకునే వెసులుబాటు ఉంది. ఏ జిల్లా రైతులు అదే జిల్లాలోనే యూరియా బుకింగ్ చేసుకోవాల్సి ఉంటుందని.పక్క జిల్లాలో బుకింగ్ చేసుకునే అవకాశం ఉండదు అన్నారు. అవగాహన ఉన్న రైతులు ఇంటి నుంచే యూరియా బుక్ చేసుకోవచ్చు అన్నారు.

## తల్లిదండ్రుల గెలుపుకు కూతుర్ల ప్రచారం


ప్రచారం నిర్వహిస్తున్న బృంగి నిఖిత, బృంగి అక్షరలు

**కల్వకుర్తి, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త:** ఎన్నికలు జరుగుతున్నాయంటనే గ్రామాల్లో పండుగ వాతావరణం నెలకొంటుంది. గ్రామ, పట్టణాల్లో ఎన్నికల సందడి నెలకొంటే బరిలో నిలిచిన అభ్యర్థుల ఇండ్లలో మాత్రం మా కుటుంబ సభ్యులు ఈ ఎన్నికల్లో గెలిచి తీరాల్సిందేనని గెలిపించుకునేందుకు ఎన్నో ప్రయత్నాలు. ఎంతో మంది ఓటర్లను మచ్చిక చేసుకున్నందుకు వారు చేయని ప్రయత్నాలు ఉండవు. కల్వకుర్తి మున్సిపాలిటీ పరిధిలో పోటాపోటిగా ఇరు పార్టీల అభ్యర్థులు ప్రచారాన్ని కొనసాగిస్తు ఎన్నికల్లో విజయాన్ని సాధించి నమ్మిన ప్రజలకు న్యాయం చేయాలనే లక్ష్యంతో ముందుకు సాగుతు ప్రచారాన్ని కొనసాగిస్తున్నారు. అదే తరుణంలో పార్టీ బలపరిచిన అభ్యర్థిని గెలిపించాలని ఆ పార్టీ కార్యకర్తలు, నాయకులు ప్రచారం నిర్వహించడం ఒక ఎత్తైతే... కల్వకుర్తి మున్సిపల్ చైర్మన్ అభ్యర్థిగా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి బృంగి రత్నమాల ఆనంద్‌కుమార్,13వ వార్డులో బృంగి ఆనంద్‌కుమార్ ఇద్దరు కూతుర్లు బృంగి నిఖిత, బృంగి అక్షరలు వారి తల్లిదండ్రులుపోటీ చేస్తున్న వార్డులలో ప్రచారాన్ని నిర్వహిస్తూ మా తల్లిదండ్రులకు మీ అమూల్యమైన ఓట్లు వేసి గెలిపిస్తే.. కల్వకుర్తి పట్టణాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తారని ఓటర్ల వివరిస్తూ తమదైన శైలిలోప్రచారాన్ని కొనసాగిస్తున్నారు. కల్వకుర్తి మున్సిపాలిటి ఎన్నికల్లో 13వ వార్డు నుంచి కల్వకుర్తి పట్టణ మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థిగా పోటీలో ఉండగా, మున్సిపాలిటీ చైర్ పర్సన్ కాంగ్రెస్ పార్టీ నుంచి బరిలో బృంగి రత్నమాల ఆనంద్‌కుమార్‌ల గెలుపు కోసం వారి కూతుర్లు బృంగి నిఖిత, బృంగి అక్షరలు 7వ వార్డు, 13వ వార్డులల్లో ఇంటింటికి తిరిగి తల్లిదండ్రులకు మద్దతుగా ప్రచారాన్ని కొనసాగిస్తూ ముందుకు సాగుతున్నారు. గతంలోనే బృంగి ఆనంద్ కుమార్ కల్వకుర్తి పట్టణానికి సర్పంచిగా పనిచేసి పట్టణాన్నిఎంతో అభివృద్ధి చేశారని,ఈ ఎన్నికల్లో గెలిపిస్తే మరింత అభివృద్ధి చేసి ప్రజలకు అందుబాటులో ఉండి వారి కష సుఖాలలో తోడుంటారని వారు తల్లిదండ్రుల తరఫున ప్రచారాన్ని కొనసాగిస్తున్నారు.

## మైకులు, ర్యాలీలకు అనుమతి తప్పనిసరి

ఎన్నికల ప్రవర్తన నియమావళి పాటించాలి : డిఎస్పీ వెంకటేశ్వర్లు



**మహబూబ్‌నగర్ క్రైమ్, ఫిబ్రవరి5 ప్రభాతవార్త:** మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో మహబూబ్‌నగర్ మున్సిపల్ కార్పొరేషన్, భూత్పూర్, దేవరకద్ర మున్సిపాలిటీల పరిధిలో పోటీ చేస్తున్న అభ్యర్థులందరూ ఎన్నికల సంఘం నిర్దేశించిన ఎన్నికల ప్రవర్తన నియమావళిని తప్పనిసరిగా పాటించాలని మహబూబ్‌నగర్ డిఎస్పీ వెంకటేశ్వర్లు ఒక పత్రికా ప్రకటనలో తెలిపారు.ప్రచార నిమిత్తం వినియోగించే వాహనాలకు సంబంధించి ముందుగా సంబంధిత మున్సిపల్ కమిషనర్ వద్ద అనుమతి (పర్మిషన్) తీసుకోవాలని, అనంతరం మహబూబ్‌నగర్ డిఎస్పీ కార్యాలయంలో మైక్ పర్మిషన్, ర్యాలీ పర్మిషన్, బహిరంగ సభలకు సంబంధించిన అనుమతులు తప్పనిసరిగా పొందాలని ఆయన స్పష్టం చేశారు. ఎటువంటి అనుమతి లేకుండా వాహనాలు, మైక్‌లు, ర్యాలీలు లేదా బహిరంగ సభలు నిర్వహించరాదని, అలాగే అభ్యర్థులు ఎవరు కూడా ఎన్నికల ప్రవర్తన నియమావళిని ఉల్లంఘించకూడదని డిఎస్పీ హెచ్చరించారు. ఎవరైనా అభ్యర్థులు లేదా వారి అనుచరులు ఎన్నికల ప్రవర్తన నియమావళిని ఉల్లంఘించినట్లు గుర్తించిన యెడల, ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకోబడతాయని డిఎస్పీ వెంకటేశ్వర్లు ఈ సందర్భంగా తెలిపారు. అభ్యర్థులందరూ ఎన్నికలు శాంతియుతంగా, నిబంధనల ప్రకారం జరిగేలా పోలీస్ శాఖకు సహకరించాలని కోరారు.

## అఖిలభారత జాతీయ సమ్మెను జయప్రదం చేయండి

సిఐటియు జిల్లా నాయకులు భరత్ కుమార్


సమ్మె నోటీసు అందజేస్తున్న మధ్యాహ్న భోజన కార్మికులు

**మాగనూర్, ఫిబ్రవరి5 ప్రభాతవార్త:** ఈనెల 12న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా నాయకులు భరత్ కుమార్ పిలుపునిచ్చారు. గురువారం మాగనూర్ ఎంఈఓ కార్యాలయంలో సిబ్బందికి సమ్మె నోటీస్ మధ్యాహ్న భోజన కార్మికులు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం 29 కార్మిక చట్టాల స్థానంలో కేంద్ర ప్రభుత్వం తెచ్చిన నాలుగు లేబర్ కోడ్ లను అమల్లోకి తెస్తూ 2025 నవంబర్ 21న ఇచ్చిన నోటిఫికేషన్ రద్దు చేయాలని డిమాండ్ చేశారు. విద్యుత్ సవరణ చట్టం 2025 ను ఉపసంహరించుకోవాలని కోరారు. పేదలకు పని గ్యారంటీ కల్పిస్తున్న ఎంజీఎన్ఆర్ఈజీప చట్టాన్ని కొనసాగించాలని కోరారు .పెరుగుతున్న నిత్యవసర ధరలకు అనుగుణంగా మధ్యాహ్న భోజన కార్మికులకు వేతనాలు పెంచాలన్నారు.కాటన్ బట్టల యూనిఫాం ఇవ్వాలని,సామాజిక భద్రతకల్పించాలని కోరారు.గుడ్లకు అదనంగా బడ్జెట్ కేటాయించాలి.లేబర్ కోడ్‌కు ప్రజా కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా జరిగే ఈ సమ్మెలో కార్మిక వర్గం అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షురాలు ప్రమీల దేవి, గౌషియబేగం, సంతోషి, అనిత,మణెమ్మ ,శంకరమ్మ నర్సమ్మ పాల్గొన్నారు.

## తేనెటీగల పెంపకంపై అవగాహన కార్యక్రమం

**దామరగిద్ద, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త:** దామరగిద్ద మండల పరిధిలోని మద్దెలబీడ్ గ్రామంలో రైతులకు తేనెటీగల పెంపకం,వాటి ఉపయోగాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఉద్యాన శాఖ అధికారి హర్షవర్ధన్ రెడ్డి, విస్తరణ అధికారి వినోద్ కుమార్ పాల్గొని తేనెటీగల ప్రాముఖ్యత, పంటల దిగుబడుల పెంపులో వాటి పాత్రను వివరించారు. గ్రామ రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అణువిద్యుత్ కేంద్రం ఏర్పాటు చేయొద్దని కలెక్టర్‌కి వినతి

**నారాయణ పేట, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త:** నారాయణపేట జిల్లా కృష్ణ మండలానికి సుమారు 3-4 కిలోమీటర్ల దూరంలో కృష్ణా నది తీరంలో కర్ణాటక ప్రభుత్వం అణువిద్యుత్ కేంద్రం ఏర్పాటు చేయాలనే ప్రతిపాదనపై సర్వేనిర్వహించి నివేదికను కేంద్ర ప్రభుత్వానికి పంపినట్లు సమాచారం. ఈ నేపథ్యంలో ఆ ప్రాజెక్ట్ వల్ల నారాయణపేట జిల్లా ప్రజలు, రైతులకు భవిష్యత్తులో ఇబ్బందులు తలెత్తే అవకాశముందని సామాజిక కార్యకర్త హెచ్. నర్సింహా ఆందోళన వ్యక్తం చేశారు.ఈ విషయాన్నిరాష్ట్ర ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లిఅణువిద్యుత్ కేంద్రంఏర్పాటు కాకుండా చర్యలు తీసుకోవాలని కోరుతూ కలెక్టర్ కార్యాలయంలో పరిపాలన అధికారి ఎస్. శ్రీధర్‌కు వినతిపత్రం సమర్పించారు. గతంలో కృష్ణా నది తీర ప్రాంతంలో రెండుథర్మల్ పవర్ ప్లాంట్లు, అనేక కెమికల్ ఫ్యాక్టరీలు ఏర్పాటు చేయడం వల్ల కలుషిత వ్యర్థాలు నదిలో కలిసి పోయి జల కాలుష్యం పెరిగిందని తెలిపారు.ఆనీటిని వినియోగించిన ప్రజలకు పలురకాల వ్యాధులు వచ్చాయని పేర్కొన్నారు అణు విద్యుత్ కేంద్రంఏర్పాటు జరిగితే భవిష్యత్తులో సాగునీటి సమస్యలు తలెత్తే అవకాశం ఉందని, ఏదైనా ప్రమాదం సంభవిస్తే పర్యావరణ కాలుష్యం తీవ్రంగా పెరిగి ప్రజలఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం చూపే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ప్రజలను అణుముప్పు నుంచి రక్షించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## నల్లమల్ల టైగర్ రిజర్వ్ ఫారెస్ట్ స్టడీ టూర్ భవిష్యత్ పాలనకు మార్గదర్శకం కావాలి


శాంతికుమారికి స్వాగతం పలుకుతున్న కలెక్టర్

**మొదటి పేజీ తరువాయి భాగం..**
ప్రదేశాల సందర్శన విజయవంతం చేసేలా కృషి చేయడం జరిగిందని తెలిపారు. అధికారులు క్షేత్రస్థాయి సందర్శన శిక్షణతో నేర్చుకున్న ప్రతి అంశాన్ని ప్రజలకు మంచి పాలన అందించేలా భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని కలెక్టర్ అధికారులు సూచించారు. గురువారం నల్లమల్ల అటవీ ప్రాంతంలోని సలేశ్వరం ట్రెక్కింగ్‌కు శిక్షణ అధికారులతో కలిసి శాంతి కుమారి వెళ్లారు. ఈ కార్యక్రమంలో జిల్లా అటవీ శాఖ అధికారి రేవంత్ చంద్ర, అదనపు కలెక్టర్ అమరేందర్, జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి ఫిరంగి, వివిధ శాఖల అధికారులు తదితరులు ఉన్నారు.

## ఎస్ఐఆర్ మ్యాపింగ్ వేగవంతం చేయాలి

**మొదటి పేజీ తరువాయి భాగం..**
గ్రామ పెద్దల ద్వారా గాని సహకారం తీసుకొని సాధ్యమైనంత త్వరగా ప్రోగ్రెస్‌కి అవకాశం ఇవ్వాలన్నారు.దీనిమీద ప్రతిరోజ వీడియో కాన్ఫరెన్స్ తీసుకొని ఏ గ్రామం ఏ మండలం మండల సూపర్‌వైజర్ల ద్వారా సమాచారం తీసుకొని ఎక్కడైతే తక్కువ మ్యాపింగ్ ఉందో వారు పనిలో పురోగతి కాకపోతే ఎలక్షన్ కమిషన్ ఇన్స్ట్రక్షన్ ప్రకారం తగు చర్యలు తీసుకోవాలన్నారు. కాబట్టి జిల్లాలో ఉన్న అన్ని మండలాల బిఎల్ఓ సూపర్‌వైజర్లందరూ క్రమంతప్పకుండా ప్రతిరోజు ఉదయము నుంచి మధ్యాహ్నం వరకు తప్పకుండ బిఎల్ఓ లతో పాటు ప్రతిరోజు తిరిగి వివరాలు తెలుసుకుంటూ ఎస్ఐఆర్ మ్యాపింగ్ విషయంలో ప్రోగ్రెస్ అంటే వేగంపెంచాలని వచ్చే నెలలో మాకు ఎస్ఐఆర్ 2025 ప్రారంభించే అవకాశం ఉంది. కాబట్టి అన్ని ఫీల్డ్ వర్క్ పూర్తి చేసుకోవాలని బిఎల్ఓ సూపర్‌వైజర్లకు సూచనలు ఇవ్వడం జరిగింది. ప్రతిరోజు దీని మీద సాయంత్రం ఐదుగంటలకు వీడియో కాన్ఫరెన్స్ తీసుకోవడం జరుగుతుంది. తక్కువ పర్ఫామెన్స్ మీద ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని ఆదేశించడం జరిగింది. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో మహబూబ్ నగర్, జడ్చర్ల, దేవరకద్ర నియోజక వర్గాల ఎన్నికల డిప్యూటీ తహసిల్దార్ లు పాల్గొన్నారు.

# భూత్పూర్ మున్సిపాలిటీ ఎన్నికల్లో సందిగ్ధం

◆ గెలుపెవరిదన్నదీ తేల్చలేని వైనం
◆ అన్ని వార్డుల్లో త్రిముఖ పోటీ
◆ కొన్ని వార్డుల్లో హంగ్ ఏర్పడే అవకాశాలు
◆ అధికార, ప్రతిపక్ష పార్టీల మధ్య గట్టి స్పర్థ
◆ రిజర్వేషన్ల ఖరారుతో పార్టీల అంచనాలు తారుమారు




**భూత్పూర్, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త:** మరో ఆరు రోజుల్లో జరుగనున్న భూత్పూర్ మున్సిపాలిటీ ఎన్నికల్లో ఆయా పార్టీలలో సంగ్దిద్ధం ఏర్పడింది. ఎన్నికలలో గెలుపెవరిదన్నదీ ఇదమిత్తంగా చెప్పలేకపోతున్నారు. రిజర్వేషన్ల ఖరారుతో ఆయా పార్టీల నాయకుల అంచనాలు తారుమారయ్యాయి. రిజర్వేషన్లు ఖారారు కాకమునుపే కొన్ని పార్టీలు తమ చైర్మన్ అభ్యర్థుల్ని ఖరారు చేసుకోగా, రిజర్వేషన్ల ఖరారు అనంతరం వారి అంచనాలు తారుమారై ఏమి చేయలేని నిశబ్ధత, సంగ్ధిద్ధత ఏర్పడిందనే చెప్పాలి. భూత్పూర్ మున్సిపల్ చైర్మన్ పదవీ ఎస్టీ జనరల్‌కు రావడంతో ఆయా పార్టీలు ఎస్టీ సామాజిక వర్గం నుంచి తమ ఎస్టీ అభ్యర్థులను ఎంపిక చేసుకునే ప్రయత్నాలు చేశారు. అధికార పార్టీ కాంగ్రెస్‌లో చేరిన బీఆర్ఎస్ యువజన విభాగం పట్టణ అధ్యక్షుడు, మాజీ కౌన్సిలర్ ముడావత్ బాలకోటి(బాలు)ని తమ పార్టీ చైర్మన్ అభ్యర్థిగా ఎమ్మెల్యే జీఎంఆర్ పలు సందర్భాలు, కాంగ్రెస్ సమావేశాల్లో ప్రకటించారు. దీంతో బాలకోటి తన పదవీని పదిలం చేసుకునేందుకు రంగం సిద్ధం చేసుకున్నారు. ఈ మేరకు తన కేడర్ తయారు చేసుకుని భూత్పూర్ మున్సిపాలిటీలోని పదివార్డులలో రెండు వార్డులలో తన సతీ సమేతంగా ఎన్నికల బరిలో నిలిచారు. ఎలాగైగైనా ఆరు స్థానాలు గెలిచి భూత్పూర్ మున్సిపాలిటీలో కాంగ్రెస్ జెండానెగురవేయాలని విశ్వప్రయత్నాలు సాగిస్తున్నారు. రిజర్వేషన్లు ఖరారు కాకమునుపు చైర్మన్ అభ్యర్థిగా చెలామణి అయిన పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు లిక్కి నవీన్‌గౌడ్ రిజర్వేషన్‌లో చైర్మన్ పదవీ ఎస్టీ జనరల్‌కు కేటాయించడంతో పట్టణ అధ్యక్షుడి హోదాలో పదివార్డులలో కాంగ్రెస్ పార్టీ గెలుపు గుర్రాలను(అభ్యర్థులను) నిలపడంలో తన వంతు పాత్రను నిర్వర్తిస్తున్నారు. పదోవార్డు బీసీ మహిళకు రావడంతో తన మాతృమూర్తి లిక్కి సూర్యకళను నిలిపి తల్లి తరఫున విస్తృత ప్రచారం చేస్తున్నారు. పదోవార్డుతో పాటు మిగిలిన అన్నివార్డులలో స్థానిక నాయకుల్ని సమన్వయ పరిచి కాంగ్రెస్ అభ్యర్థులు విజయం వైపు అడుగులేసేందుకు పోరాటం చేస్తున్నారు. ఇంతవరకు బాగానే ఉన్నా. అధికార పార్టీ కాంగ్రెస్‌కు ఆశించిన ఫలితాలు దక్కకపోవచ్చనే అభిప్రాయం రాజకీయ పరిశీలకుల నుంచి బాహాటంగా వినవస్తున్నాయి. మున్సిపాలిటీలోని అన్ని వార్డులలో ప్రముఖంగా త్రిముఖ పోటీ ఉంది. ఎస్టీ మహిళకు కేటాయించిన ఒకటవ వార్డులో అధికార పార్టీ కాంగ్రెస్ అభ్యర్థి(చైర్మన్ అభ్యర్థి ముడావత్ బాలకోటిసతీమణి) ముడావత్ మాధురి బీఆర్ఎస్, బీజేపీల నుంచి గట్టి పోటీనెదుర్కొంటున్నారు. కాంగ్రెస్ రెబల్ అభ్యర్థి స్వతంత్ర అభ్యర్థిగా బరిలో ఉన్న సభావత్ సౌజన్య గట్టి పోటీనిస్తున్నారు. ప్రచారంలో ప్రధాన పార్టీలకంటే ముందు వరుసలో ఉన్నట్లు చెబుతున్నారు. ఇక బీసీ మహిళకు కేటాయించిన మున్సిపాలిటీలోని రెండోవార్డులో త్రిముఖ పోటీ నెలకొంది. అధికార పార్టీ కాంగ్రెస్ అభ్యర్థి నిమ్మల అన్నపూర్ణకు బీఆర్ఎస్ అభ్యర్థి అనుప సుజాత గట్టి పోటీనిస్తున్నారు. మరో అభ్యర్థి బీజేపీనుంచి బరిలో ఉన్న సిగురం సంధ్యారాణి పోటీలో ఉండి గట్టి పోటీనిస్తున్నారు. త్రిముఖ పోటీలో అధికార పార్టీకి చుక్కెదురు తప్పదని పలువురు భావిస్తున్నారు. ఎస్టీ జనరల్‌కు కేటాయించిన మూడో వార్డు నుంచి ప్రధానంగా ద్విముఖ పోటీ ఉంది. అధికార పార్టీ కాంగ్రెస్ నుంచి సీనియర్ కాంగ్రెస్ నాయకుడు పాల్యావత్ లాల్య, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు, మాజీ సర్పంచి ప్రమీల భర్త కాట్రావత్ రాము పోటీలో నువ్వా? నేనా?? అన్నట్లుగా ఉన్నారు. బీజేపీ నుంచి నూతనంగా ఎన్నికల బరిలో ఉన్న పాత్లావత్ సోమ్లనాయక్ కూడా గట్టి పోటీనిస్తున్నారు. రంగంలో తీన్మార్ మల్లన్న పార్టీ కొత్తగా తెలంగాణ రాజ్యాధికార పార్టీ నుంచి పాత్లావత్ తిరుపతయ్య పోటీలో ఉన్నారు. ఇదే వార్డు నుంచి స్వతంత్ర అభ్యర్థిగాపోటీలో ఉన్న ముత్తయ్య కొన్ని ఓట్లను చీల్చే అవకాశాలున్నాయని పలువురు రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు. ఎస్టీ జనరల్‌కు కేటాయించిన నాల్గోవార్డు నుంచి అధికార పార్టీ కాంగ్రెస్, ప్రతిపక్ష పార్టీ బీఆర్ఎస్ మధ్య గట్టి పోటీ నెలకొంది. అధికార పార్టీ కాంగ్రెస్ నుంచి యువకుడు గడ్డం సాయిప్రసాద్‌కు బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు, బీఆర్ఎస్ యువజన విభాగం పట్టణ ఉపాధ్యక్షుడు గడ్డం ప్రేమ్‌కుమార్‌లు నువ్వా? నేనా?? అన్నట్లు ఉన్నారు. ఇద్దరిలో గెలుపెవరిది అన్నదీ ఖచ్చితంగా చెప్పలేకపోతున్నారు. గడ్డంప్రేమ్‌కుమార్ రాజకీయంలో గడిచిన దశాబ్ద కాలంగా వార్డు ప్రజల్లో మమేకమై ఉన్నారు. ఇదేవార్డు నుంచి బీజేపీ అభ్యర్థిగా మండి మన్యం పోటీ పడుతున్నారు. అయితే ప్రధాన పోటీ ప్రేమ్–సాయిప్రసాద్‌ల మధ్యే ఉంటుందని పలువురు భావిస్తున్నారు. బీసీ జనరల్‌కు కేటాయించిన ఐదోవార్డులో ప్రధానంగా త్రిముఖ పోటీ నెలకొంది. ఈ వార్డు నుంచి అధికార పార్టీ కాంగ్రెస్ అభ్యర్థిగా పట్టణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కెంద్యాల పద్మ, బీఆర్ఎస్ అభ్యర్థిగా మాజీ కౌన్సిలర్ కృష్ణవేణి భర్త, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు మూష బాల స్వామి, బీజేపీ నుంచియురాధి మహానంది ప్రధానంగా పోటీ పడుతున్నారు. వీరిలో అధికార పార్టీకి ధీటు బీఆరెస్, బీజేపీ, బీఆర్ఎస్ అభ్యర్థులు నువ్వా? నేనా?? అన్నట్లు పోటీపడుతున్నారు. ఇక బీసీ జనరల్‌కు కేటాయించిన ఆరో వార్డులో ప్రధానంగా త్రిముఖ పోటీ ఉంది. అధికార పార్టీ కాంగ్రెస్ నుంచి అభ్యర్థిగా కెంద్యాల మశ్చందర్, బీఆర్ఎస్ నుంచి మాజీ కౌన్సిలర్ ఎల్ రామకృష్ణ, బీజేపీ నుంచి కెంద్యాల శ్రీనివాసులు ప్రధానంగా పోటీ పడుతున్నారు. ఎస్టీ మహిళకు కేటాయించిన ఏడోవార్డు నుంచి త్రిముఖ పోటీ ఉంది. కాంగ్రెస్ నుంచి శ్రీదేది, బీఆర్ఎస్ నుంచి తీలేటి స్వాతి, బీజేపీ నుంచి లత సూరన్నగారిలు పోటీపడుతున్నారు. వీరిలో గెలుపెవరిదన్నదీ చెప్పలేకపోతున్నారు. ఇక భూత్పూర్ మున్సిపాలిటీలో అత్యంత కీలకమైన అన్ రిజర్వ్‌డ్ జనరల్‌కు కేటాయించిన ఎనిమిదోవార్డు నుంచి అధికార పార్టీ కాంగ్రెస్ నుంచి చైర్మన్ అభ్యర్థి ఎం బాలకోటి(బాలు)కు ధీటుగా బీఆర్ఎస్ నుంచి మాజీ కౌన్సిలర్, పార్టీ సీనియర్ నాయకుడు అజీజ్, బీజేపీ నుంచి మాజీ కౌన్సిలర్ భర్త, బీజేపీ జిల్లా మైనార్టీ మోర్చా అధ్యక్షుడు ఎండి ఫారూక్‌తలపడుతున్నారు. ఈ ముగురిలో గెలుపెవరన్నదీ చెప్పడం కష్టమని పలువురు భావిస్తున్నారు. ఒకవేళ ఇరువురు ఏకమై అధికార పార్టీ కాంగ్రెస్‌కు చుక్కెదురుగా మారే అవకాశముందని పలువురు భావిస్తున్నారు. ఎస్టీ జనరల్‌కు కేటాయించిన భూత్పూర్ మున్సిపాలిటీ చైర్మన్ పదవీని ఆశిస్తున్న చైర్మన్ అభ్యర్థి ఎం బాలకోటి(బాలు) గెలుపు అంత సనాయాసమేంకాదని పలువురు రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు. చైర్మన్ పదవీని కాంక్షించే బాలకోటి చాలా గ్రౌండ్ వర్క్ చేయాల్సిన అవసరముందని రాజకీయ పరిశీలకులు పేర్కొంటున్నారు. ఎస్టీ మహిళకు కేటాయించిన తొమ్మిదోవార్డు నుంచి అత్యధికంగా ఐదుగురు మహిళామణులు పోటీ పడుతున్నారు. అధికార పార్టీ కాంగ్రెస్ నుంచి చంద్రకళ, బీఆర్ఎస్ నుంచి సంధ్య లావుడ్య, బీజేపీ నుంచి పాల్యావత్ మోతిలు ప్రధానంగా పోటీపడుతుండగా, పాత్లావత్ మనెమ్మ, సభావత్ శిరీషలు స్వతంత్ర అభ్యర్థులుగా పోటీలో ఉన్నారు. అయితే వీరిలో ప్రధానంగా కాంగ్రెస్, బీఆర్ఎస్‌ల మధ్యే ప్రధాన పోటీ ఉంటుందని పలువురు భావిస్తున్నారు. ఇక మున్సిపాలిటీ మరో అత్యంత కీలకమైన వార్డుగా భావించే బీసీ మహిళకు కేటాయించిన పదోవార్డు నుంచి అధికార పార్టీ అభ్యర్థినిగా పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు లిక్కి నవీన్‌గౌడ్ మాతృమూర్తి లిక్కి సూర్యకళకు ధీటుగా బీఆర్ఎస్ అభ్యర్థిని కడప పద్మజ పోటీ పడుతుండగా, బీజేపీ నుంచి దిడ్డి లక్ష్మి పోటీలో ఉన్నారు. నాహిద్ బేగం అనే మహిళ స్వతంత్ర అభ్యర్థినిగా పోటీ పడుతున్నారున్నారు. వీరిలో ప్రధానంగా అధికార పార్టీ కాంగ్రెస్ అభ్యర్థిని లిక్కి సూర్యకళ, బీఆర్ఎస్ అభ్యర్థిని కడప పద్మజల మధ్య గట్టి పోటీ ఉంది. వీరిద్దరిలో గెలుపెవరిదన్నదీ ఇదమిత్తంగా చెప్పలేమన్న భావన రాజకీయ పరిశీలకుల్లో నెలకొంది. ఇద్దరిలో ఏ ఒక్కరి గెలుపు అంత సులువుకాదన్న అభిప్రాయం సర్వత్రా వ్యక్తమౌతోంది.

## ఇందిరమ్మ గృహ నిర్మాణానికి భూమి పూజ



ఇందిరమ్మ గృహ నిర్మాణానికి భూమిపూజ చేస్తున్న దృశ్యం

**రాజాపూర్, ఫిబ్రవరి5 ప్రభాతవార్త:** రాజాపూర్ మండలంలోని తిరుమలాపూర్ గ్రామంలో గురువారం సర్పంచ్ బంగారి సంతోష వెంకటేష్, ఇందిరమ్మ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో గ్రామానికి చెందిన మేకల నాగలక్ష్మి నూతన ఇందిరమ్మ గృహ నిర్మాణానికై భూమిపూజ చేశారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ ఏ ఈ నరసింహారెడ్డి, పంచాయతీ కార్యదర్శి భరత్ కుమార్, డిప్యూటీ సర్పంచ్ రామచందర్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు చాకలి లింగం, పోలేపల్లి చంద్రయ్య, రాధాకృష్ణగౌడ్, చింతకిందికృష్ణ, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు సత్యనారాయణగౌడ్, చుక్క నర్సిములు మాజీ వార్డ్ సభ్యులు మేకల శ్రీనివాస్ వార్డు సభ్యులు చుక్క మంజులరాజు, రహీమద్ పాషా, శ్రీనివాస్‌రెడ్డి, సంతోష్ వెంకటమ్మ పుల్లయ్య, ప్రకాష్, చెన్నయ్య, స్వరూప శ్రీశైలం, కేతవత్ అరుణ రెడ్యానాయక్, నాయకులు, పోలేపల్లి విజయ్ కుమార్, వడ్డే గోపాల్, శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

## గందరగోళంగా పరీక్ష విధానం

### ప్రశ్నాపత్రంలో తప్పులు : ఏబీవీపీ

**మహబూబ్‌నగర్ టౌన్, ఫిబ్రవరి5 ప్రభాతవార్త:** పాలమూరు యూనివర్సిటీలో లా 1వ సెమిస్టర్ విద్యార్థుల విషయంలో యూనివర్సిటీ అధికారులు తీసుకుంటున్న అనాలోచిత నిర్ణయాలను అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ)పాలమూరు యూనివర్సిటీశాఖ తీవ్రంగా ఖండిస్తోంది. ఈ సందర్భంగా పాలమూరు యూనివర్సిటీ అధ్యక్షులు రవితేజ మాట్లాడుతూ ఎలాంటి ముందస్తు సమాచారం లేకుండా, అధికారిక నోటిఫికేషన్ జారీ చేయకుండానే పరీక్ష విధానాన్ని అకస్మాత్తుగా మార్చడం విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటం ఆడటమే. ఇప్పటికే నిర్ణయించిన పరీక్షా ప్యాటర్న్ ప్రకారమే విద్యార్థులు పరీక్షలకు సన్నద్ధమయ్యారు. ఈ పరిస్థితిలో ఒక్కసారిగా పరీక్ష విధానాన్నిమార్చడంవల్ల విద్యార్థుల్లో తీవ్రగందరగోళం నెలకొనడమే కాకుండా, మానసికఒత్తిడి పెరిగింది. ఇదిపూర్తిగా విద్యా నైతికతకు విరుద్ధమైన చర్యగా ఏబీవీపీ అభిప్రాయపడుతోంది. అదేవిధంగా, లా ఫస్ట్ సెమిస్టర్ పరీక్షల్లో విడుదల చేసినప్రశ్నాపత్రంలో తీవ్ర అవకతవకలు వెలుగుచూశాయి. పరీక్ష ప్యాటర్న్ ప్రకారం పార్ట్‌ఎలో 30మార్కులు, పార్ట్ బిలో 30 మార్కులు, పార్టు సిలో 10 మార్కులు ఉండాల్సి ఉండగా, ప్రశ్నాపత్రం అనేక లోపాలతో ముద్రించబడటం యూనివర్సిటీ అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనంగా మారింది. ఈ తప్పిదాల వల్ల విద్యార్థులు పరీక్ష హాల్‌లో తీవ్ర అయోమయం చెందారని ఏబీవీపీ పేర్కొంది. ఈ సమస్యలను యూనివర్సిటీ అధికారుల దృష్టికి తీసుకెళ్లినప్పటికీ వారు స్పందించకపోవడం, నిరక్ష్యంగా వ్యవహరించడం అత్యంత దురదృష్టకరం. విద్యార్థుల సమస్యలను పట్టించుకోని ఈ వైఖరిని ఏబీవీపీ తీవ్రంగా వ్యతిరేకిస్తోంది. యూనివర్సిటీ అధికారులు బాధ్యతతో వ్యవహరించకుండా విద్యార్థుల జీవితాలతో ప్రయోగాలు చేయడం తగదని హెచ్చరిస్తోంది. ఏబీవీపీ డిమాండ్స్: 1. లా 1వ సెమిస్టర్ పరీక్షలను కొత్తగా ప్రకటించినప్యాటర్న్ ప్రకారమే నిర్వహించాలి. 2. ఈ గందరగోళానికి బాధ్యత వహిస్తూ యూనివర్సిటీ లా కళాశాల ప్రిన్సిపాల్, పరీక్షల నియంత్రణ అధికారి, రిజిస్ట్రార్ మరియు వైస్ ఛాన్సలర్ వెంటనే రాజీనామా చేయాలి. 3. ఇప్పటికే నిర్వహించిన లేదా నిర్వహించనున్న పరీక్షలను వెంటనే రద్దు చేసి, పునఃపరిశీలనతో న్యాయమైన విధానంలో పరీక్షలను మళ్లీ నిర్వహించాలి. విద్యార్థులకు న్యాయం జరిగే వరకు ఏబీవీపీ పోరాటం కొనసాగుతుందని ఈ సందర్భంగా స్పష్టం చేసింది.

## సెమిస్టర్ ఫలితాలు విడుదల



డిగ్రీ సెమిస్టర్ ఫలితాలు విడుదల చేస్తున్న దృశ్యం

**మహబూబ్‌నగర్, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త:** పాలమూరు విశ్వవిద్యాలయం ఉపకులపతి ప్రొ॥ జిఎన్ శ్రీనివాస్, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ పి.రమేష్ బాబు పరిపాలన భవనములో పరీక్షల నియంత్రణ అధికారి డా.కె. ప్రవీణతో కలిసి డిగ్రీ1వ సెమిస్టర్(30.08 ), 3వ సెమిస్టర్ (39.72 ), 5వ సెమిస్టర్ రెగ్యులర్ పరీక్ష ఫలితాలను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో పరీక్షల నియంత్రణ అధికారి డా. కె.ప్రవీణ, ఎగ్జామినేషన్ కోఆర్డినేటర్ డా. అరుంధతిరెడ్డి, టెక్నికల్ అసిస్టెంట్ గౌతమ్ పాల్గొన్నారు.

## 13వ వార్డులో బిఆర్‌యస్ పార్టీకి ప్రజల నీరాజనం

**గద్వాల ఫిబ్రవరి 5, ప్రభాతవార్త:** పట్టంలోని 13వ వార్డు బురదపేట లో బిఆర్ యస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి జి.సత్యనారాయణకు ప్రజలు నీరాజనం పలికారు. ప్రచారంలో భాగంగా గురువారం 13వ వార్డులో మాజీ మున్సిపల్ చైర్మన్ బి ఎస్ కేశవ్ సతీష్(సత్యనారాయణ)ను గెలిపించాలని ఇంటింటి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా కేశవ్ మాట్లాడుతూ నా పదవి కాలంలో గద్వాల మున్సిపాలిటీలో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేయడం జరిగిందన్నారు. ప్రస్తుత ఎన్నికలలో కూడా బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపిస్తే పట్టణాన్ని మరింత అభివృద్ధి చేసుకోవచ్చు అని తెలిపారు. కేశవ్ ఈ పర్యటనలలో ఇంటింటా తిరుగుతూ ప్రజల సమస్యలు విన్నారు. రోడ్లు డ్రైనేజీ, వీధిదీపాలు, నీటి సమస్యలు, ప్రతిఅంశాన్ని నోటు చేసుకుని పరిష్కారానికి భరోసా ఇచ్చారు. కారు గుర్తుకు ఓటు వేసి ప్రజల మధ్య ఉండే అభ్యర్థి సతీష్ ను గెలిపిద్దాం అని పిలుపునిచ్చారు.

## పేకాట స్థావరంపై దాడి

### ఏడుగురిపై కేసు నమోదు, నగదు స్వాధీనం : దామరగిద్ద ఎస్సై రాజు



పేకాట స్థావరంపై దాడులు నిర్వహించిన పోలీసులు

**దామరగిద్ద, ఫిబ్రవరి5 ప్రభాతవార్త:** దామరగిద్ద మండలం విఠలాపూర్ గ్రామ శివారులో పేకాట ఆడుతున్న వ్యక్తులపై దామరగిద్ద పోలీసులు, టాస్క్ ఫోర్స్ పోలీసులు సంయుక్తంగా గురువారం దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో పేకాట ఆడుతున్న ఏడుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకుని, వారి వద్ద నుంచి రూ.10,000 నగదు, 52 ప్లేయింగ్ కార్డులు, 6 మొబైల్ ఫోన్లు, 12 మోటార్ సైకిళ్లనుస్వాధీనం చేసుకున్నారు. పట్టుబడిన వారి వివరాలు:గూడెపు ఆంజనేయులు, రుద్రారం వెంకటరెడ్డి, బ్రహ్మయ్య, మేకలి చెన్నప్ప, ముక్కిడి తిరుపతి, విజయ్ కుమార్, బోయ నగేష్ పట్టుబడిన వారిపై గేమింగ్ యాక్ట్ ప్రకారంకేసునమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు దామరగిద్ద ఎస్సై రాజు తెలిపారు. ప్రజలు చట్ట విరుద్ధ కార్యకలాపాలకు దూరంగా ఉండాలని, పేకాట వంటి అక్రమ కార్యకలాపాలపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై రాజు హెచ్చరించారు.

## రెండో వార్డ్ అభ్యర్థి అన్నదానం

**భూత్పూర్, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త :** భూత్పూర్ మున్సిపాలిటీలోని రెండో వార్డ్ సిగురం సంధ్యారాణి మహేష్‌స్వామి శివస్వాములకు గురువారం గొప్లాపూర్ శివారులో శివస్వాము లకు అన్నదానం నిర్వ హించారు.

## కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యం

◆ అలంపూర్ మాజీ ఎమ్మెల్యే, ఏఐసీసీ కార్యదర్శి సంపత్ కుమార్



సమావేశంలో మాట్లాడుతున్న ఏఐసీసీ కార్యదర్శి సంపత్ కుమార్

**అయిజ ఫిబ్రవరి 5, ప్రభాతవార్త;** కాంగ్రెస్ తోనే అభివృద్ధి సాధ్యమని అలంపూర్ మాజీ ఎమ్మెల్యే ఏఐసీసీ కార్యదర్శి సంపత్ కుమార్ పేర్కొన్నారు. మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం పట్టణంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ప్రజా ఆశీర్వాద సభలో పాల్గొన్నారు. గత పాలకుల నిరక్ష్యం కారణంగా అయిజ మున్సిపాలిటీ ఎలాంటి అభివృద్ధి చెందలేదు అన్నారు. తాను ఎమ్మెల్యేగా మున్సిపల్ నూతన భవనానికి ప్రభుత్వం నుంచి నిధులు మంజూరు చేస్తే ఇక్కడి బీఆర్ఎస్ నేతలు దాన్ని అడ్డుకున్నారని తెలిపారు. నేటికీ భవనం లేక అధికారులు, ప్రజలు ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. మున్సిపాలిటీలోని పలు వార్డుల్లో నేటికీ వీధిలైట్లు, సీసీ రోడ్లు, డ్రైనేజీలు లేక ప్రజలు పడరాని పాట్లు పడుతున్నారని చెప్పారు. అందుకే సమర్థులైన నాయకులను ఎన్నుకోవాలని ప్రజలను కోరారు. మున్సిపల్ బరిలో కాంగ్రెస్ నుంచి సమర్థులైన అభ్యర్థులుపోటీలో ఉన్నారని వారిని గెలిపిస్తే పట్టణాన్ని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేస్తామన్నారు. ఇప్పటికే రూ. 20 కోట్లు నిధులు తెచ్చామని భవిష్యత్తులో మరిన్ని నిధులు తీసుకువచ్చి కాలనీల్లో సమస్యలు నివృత్తి చేస్తామన్నారు. తాను ఈ మండలానికి చెందిన చిన్నతండపాడు గ్రామ వాసిని అయిజ మండలం అంటే తన సొంత మండలంగా భావించి అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తానన్నారు. చిన్న గ్రామం నుంచి ఢిల్లీ స్థాయి వరకు ఎదిగిన తనను, తన పార్టీ కౌన్సిలర్ అభ్యర్థులను ఆదరించాలని ప్రజలను కోరారు. ఇక ఈ ప్రాంతం ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ ఒకరు కర్నూల్‌లో ఉంటే మరొకరు హైదరాబాదులో ఉంటూ ప్రజల సంక్షేమాన్ని గాలికి వదిలేసారని విమర్శించారు. అలాంటివారు బలపరిచిన అభ్యర్థులను గెలిపిస్తే మీరు కూడా సమస్యల పరిష్కారం కోసం కర్నూలు బంగ్లా ముందు కాపలా కాయాల్సి ఉంటుందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో రాష్ట్రం సర్వతోముఖాభివృద్ధి చెందుతుందని చెప్పారు. ఇప్పటికే అన్ని హామీలు అమలు అయ్యాయని అరకొరగా ఉన్న హామీలను మార్చి తర్వాత అమలు చేస్తామని చెప్పారు. ప్రధానంగా అర్హులందరికీ ఇందిరమ్మఇల్లు ఇచ్చి వారిసొంత ఇంటి కలనెరవేర్చు తామని చెప్పారు. ఇప్పటికే అర్హులైన వారికి రేషన్ కార్డులు ఇచ్చి సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామని చెప్పారు. ఇక అయిజ మున్సిపాలిటీ అభివృద్ధికి 23అంశాలతో కూడిన ఎజెండారూపొందించామని, వాటిని పూర్తిస్థాయిలో అమలు చేస్తామని చెప్పారు. ప్రధానంగా మార్కెట్ యార్డ్, బస్టాండ్అభివృద్ధి చేస్తామని, అర్బన్ పోలీస్‌స్టేషన్, తైబజార్ శాశ్వత రద్దు, డిగ్రీ కాలేజీ, బీసీబాలికల వసతిగృహం, జ్యుడీషియల్ కోర్టు, సబ్ రిజిస్టర్ కార్యాలయం, ఫైర్‌స్టేషన్, క్రీడా ప్రాంగణం ఇండోర్ స్టేడియం, బింగిదొడ్డి చెరువును మినీట్యాంక్ బండ్‌గా మార్చుతామ న్నారు. పట్టణం చుట్టూ బీటి రింగ్‌రోడ్డు నిర్మించి నూతనమున్సిపల్ భవనాన్ని నిర్మిసా మని చెప్పారు. త్వరలో జరిగే మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థుల ను గెలిపించాలని కోరారు. అనంతరం సింగిల్‌విండో మాజీచైర్మన్ పోతుల మధుసూదన్‌రెడ్డి, బీఆర్ఎస్‌గద్వాల జిల్లా కోఆర్డి నేటర్ మాల మల్లికార్జున్‌లకు కాంగ్రెస్ కండువాకప్పి పార్టీలోకి ఆహ్వానించారు. సమావేశంలోఆపార్టీ రాష్ట్ర అధికారప్రతినిధి షెక్షావలి ఆచారి, అలంపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ దొడ్డప్ప, లైబ్రరీ చైర్మన్ నీలి శ్రీనివాసులు, నాయకులు మేకల నాగిరెడ్డి, లక్ష్మికాంతారావు, కౌన్సిలర్ అభ్యర్థులు పాల్గొన్నారు.

## స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకోవాలి

◆ అదనపు ఎస్పీ ఎన్‌బి రత్నం, డిఎస్పి వెంకటేశ్వర్లు ◆ మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో మహబూబ్‌నగర్‌లో ఫ్లాగ్ మార్చ్



మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో మహబూబ్‌నగర్‌లో ఫ్లాగ్ మార్చ్ నిర్వహిస్తున్న పోలీస్ సిబ్బంది

**మహబూబ్‌నగర్ క్రైమ్ ఫిబ్రవరి5 ప్రభాతవార్త:** మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో జిల్లా ఎస్పీ డి.జానకి ఆదేశాల మేరకు మహబూబ్‌నగర్ జిల్లా పరిధిలోని వివిధ ప్రాంతాల్లో పోలీసుల ఆధ్వర్యంలో ఫ్లాగ్ మార్చ్‌లు నిర్వహించారు. ఈ కార్యక్రమాలు ఎన్నికలు ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు తీసుకున్న ముందస్తు భద్రతా చర్యల్లో భాగంగా నిర్వహించారు. భూత్పూర్ మునిసిపాలిటీ పరిధిలో అదనపు ఎస్పీ ఎన్.బి రత్నం ఆధ్వర్యంలో భూత్పూర్ టౌన్‌లో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించబడింది. ఈ సందర్భంగా అదనపు ఎస్పీ ఎన్.బి. రత్నం మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ప్రజలకుఎలాంటి ఇబ్బందులు కలగకుండా, భయభ్రాంతులు లేని ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా పోలీసు శాఖ పటిష్ట చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ప్రజలు ఎవరైనా భయపెట్టే ప్రయత్నాలు చేసినాలేదా ప్రలోభాలకు గురిచేసినా వాటికి లోనుకాకుండా నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఆయన సూచించారు. చట్టవిరుద్ధ కార్యకలాపాలపై కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో డిసిఆర్బి డిఎస్పి రమణారెడ్డి, భూత్పూర్ సిఐ రామకృష్ణ, భూత్పూర్ ఎస్సై చంద్రశేఖర్, భూత్పూర్ పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు. మహబూబ్‌నగర్ టూ టౌన్ పోలీస్ స్టేషన్, మహబూబ్‌నగర్ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో డిఎస్పి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో మరోఫ్లాగ్ మార్చ్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా డిఎస్పి మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ప్రజలకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా, స్వేచ్ఛాయుతంగా ప్రశాంతంగా ఎన్నికలు జరగేలా పోలీసు శాఖ అన్ని ముందస్తు ఏర్పాట్లు చేసిందని తెలిపారు. ప్రజలు ఎలాంటి భయభ్రాంతులకు లోనుకాకుండా ధైర్యంగా ఓటు హక్కును వినియోగించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టూ టౌన్ ఇన్స్పెక్టర్ ఇజాజ్ ఉద్దీన్, మహబూబ్‌నగర్ రూరల్ సిఐ గాంధీనాయక్, మహబూబ్‌నగర్ రూరల్ ఎస్సై విజయ్ కుమార్, టూ టౌన్ రూరల్ పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## నేను లోకల్..

**ఇక్కడ ప్రతి గల్లీ ప్రతి ఇల్లు తెలుసు..**
**నా వార్డు ప్రజల సంక్షేమం.,అభివృద్ధి లక్ష్యం**
**30వవార్డు అభ్యర్థి వెన్న లక్ష్మి లింగం యాదవ్**



**మహబూబ్‌నగర్ టౌన్, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త:** మహబూబ్నగర్ మున్సిపాలిటీ బండమీదిపల్లిలో ప్రతి గల్లీ, ప్రతి ఇల్లు తనకు తెలుసు అని, వార్డు ప్రజల సంక్షేమం, ఇక్కడ అభివృద్ధి తన ప్రధాన ధ్యేయమని 30వ డివిజన్ కార్పొరేటర్ స్వతంత్ర అభ్యర్థిగా వెన్న లక్ష్మి లింగం యాదవ్ తెలిపారు. రెండు దశాబ్దాలుగా బండమీదిపల్లి ప్రాంతంలో గ్రామ సర్పంచ్‌గా, మున్సిపల్ కౌన్సిలర్‌గా ప్రజలతో మమేకమై పనిచేశానని స్థానికులు చెబుతున్నారు. ప్రస్తుతం మరోసారి కార్పొరేటర్‌గా ప్రజలకు సేవ చేసే అవకాశం దొరికిందని, ప్రతి కుటుంబానికి ఏదో ఒక విధంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా నిరంతరం కృషి చేశానని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్లు, కాలనీల్లో సీసీ రోడ్లు, ఇండ్ల నిర్మాణానికి అనుమతులు, గొల్ల బండ తండా వరకు ప్రత్యేక సీసీ రోడ్డు వంటి అనేక అభివృద్ధి పనులు చేపట్టామని చెప్పారు. అధికార కాంగ్రెస్ పార్టీ టికెట్ ఇవ్వకుండా తనను మోసం చేసిన, తనకు ప్రజల బలం ఆశీర్వాదం ఉందని స్పష్టం చేశారు. మరోసారి తమను గెలిపిస్తే బండమీదిపల్లిని నెంబర్ వన్ గా అభివృద్ధి చేసి చూపుతానని స్పష్టం చేశారు.

## భూత్పూర్‌లో ఫ్లాగ్ మార్చ్

**భూత్పూర్, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త :** మున్సిపల్ ఎన్నికల సందర్భంగా భూత్పూర్ పోలీసులు గట్టి భద్రతా చర్య లు చేపట్టారు. పట్టణంలోని పలు వార్డులలో కవాతు నిర్వహించారు. పట్టణం లోని 9,5,8 వార్డుల్లో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిఐ రామకృష్ణ, ఎస్సై చంద్రశేఖర్ పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్మికుడికి తీవ్రగాయాలు

**భూత్పూర్, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త:** రోడ్డు ప్రమాదంలో ఇరువురు మున్సిపల్ కార్మికులకుతీవ్రగాయాలైన సంఘటన గురువారం జరిగింది. భూత్పూర్ కు చెందిన చీపుర్ల శ్రీనివాస్, నర్సింగాపూర్ కు చెందిన శివ మోటార్ బైక్ పై మున్సిపాలిటీ వర్క్ పై వెళ్తుండగా వెనక వైపు నుంచి వేగంగా వస్తున్నా బుల్లెట్ బైక్ ఢీకొట్టగా చీపుర్ల శ్రీనుకు తలకు బలమైన గాయాలై రక్తస్రావం కాగా, శ్రీనును 108 అంబులెన్సులో జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం ఆసుపత్రిలో శ్రీనివాస్ చికిత్స పొందుతున్నారు. కాగా శివ కూడా చికిత్స పొందుతున్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే, కాంగ్రెస్ జిల్లా పార్టీ అధ్యక్షులు

## బిఆర్ఎస్ కమీషన్ల పార్టీ

**నిబద్ధతతో ప్రజల కోసం పనిచేసే నిఖార్సయిన పార్టీ కాంగ్రెస్**
**తెలంగాణ అస్తిత్వాన్ని కాల రాసింది బిఆర్ఎస్సే..**
**ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు శివసేన రెడ్డి**

**వనపర్తి ప్రతినిధి, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త:** మున్సిపాలిటీ ఎన్నికల నేపథ్యంలో గురువారం జిల్లా కేంద్రంలోని 4, 5,19,20,18,1,15, 16,21,17 పలు వార్డుల్లో నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ కార్నర్ మీటింగ్ లో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే మేఘారెడ్డితో కలిసి మాట్లాడారు. సబండ వర్గాల సంక్షేమానికి కృషి చేసే పక్షపతి కాంగ్రెస్ పార్టీ అని శివసేనరెడ్డి అన్నారు. కాంగ్రెస్ పార్టీపై బిఆర్ఎస్ పార్టీ చేస్తున్న కుట్రలను వనపర్తి ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. ప్రజలు ఆశీర్వదించి పదేళ్లు పాలన ఇస్తే ప్రజల సంక్షేమం కోసం పనిచేయాలి గాని బిఆర్ఎస్ పార్టీ కమిషన్ల కోసం పనిచేస్తుందని మాట్లాడారు. దశాబ్దాల చరిత్ర గలిగిన పార్టీ కాంగ్రెస్ పార్టీ ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేసింది గాని బిఆర్ఎస్ పార్టీలాగా ప్రజలను అణిచివేసే నీచసంస్కృతికిదిగజారలేద న్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రెండున్నర ఏండ్లు పరిపాలన చేస్తోంది. ఎక్కడఅవినీతి మరకలు లేకుండా పనిచేస్తుంది అన్నారు. బిఆర్ఎస్ పార్టీ పనిచేస్తున్న నాయకులుఫామ్‌హౌస్‌లు, ఆస్తులు సంపాదించుకోవడంలో నిమగ్నమయ్యారన్నారు. గత ప్రభుత్వ హయాంలో నిరుపేదలకు పదేండ్ల కాలంలో ఒక రేషన్ కార్డు ఇవ్వలేని దౌర్భాగ్య పరిస్థితి ఉండేదన్నారు. రేవంత్ రెడ్డి సర్కార్ (ప్రజాపాలన) లో సంక్షేమ ధ్యేయంగా పనిచేస్తుందన్నారు. వనపర్తి నియోజకవర్గంలో ఇప్పటివరకు రూ. 850 కోట్లతో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టింది నిజం కాదా అన్నారు. ప్రజలందరూ కాంగ్రెస్ అభ్యర్థులను ఆశీర్వదించి, ఆదరించి గెలిపిస్తే వనపర్తి మున్సిపాలిటీరాష్ట్రంలోనే ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు దోహదపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు శరవంద, వెంకటేశ్వర్లు, ఎల్ఐసి కృష్ణ, పాకనాటి కృష్ణయ్య, పిడి జయనందం, చుక్క జయశ్రీ, సౌమ్య, ప్రతిభ, ధనలక్ష్మి, షేక్ బషీర్, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, మహిళలు, పలువురు పాల్గొన్నారు.

## అభ్యసన సామర్థ్యాలను పెంపొందించాలి

### డిఈఓ రమేష్ కుమార్

**బిజినేపల్లి, ఫిబ్రవరి5 ప్రభాతవార్త:** ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు మెరువైన సామర్థ్యాలు అందేలా కృషి చేయాలని, విద్యా ర్థులు మెరుగైన ఫలితాలు సాధించేలా నాణ్యమైన బోధన ఉపాధ్యా యులు అందించాలని నాగర్ కర్నూల్ జిల్లా విద్యాశాఖ అధికారి ఏ.రమేష్ కుమార్ ఉపాధ్యాయులకు సూచించారు. బిజినపల్లి కేజీబీవీ, టీఎస్ సంత బజార్, ఖానాపూర్ ప్రాథమికోన్నత పాఠశాలను జిల్లా విద్యాశాఖ అధికారి ఏ రమేష్ కుమార్ సందర్శించారు. కేజీబీవీ విద్యార్థినిలకు ఆహార పదార్థాల నిల్వలను తనిఖీ చేసిన ఆయన, మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని ఆదేశించారు. విద్యార్థులకు కెరీర్ గైడెన్స్ మెరుగైన శిక్షణ ఇవ్వాలని ఉపాధ్యాయులకు సూచించారు. 10వ తరగతి, ఇంటర్మీడియట్ పరీక్షల్లో 100 ఉత్తీర్ణత సాధించేలా కృషి చేయాలని సూచించారు. ఉపాధ్యాయుల హాజరు పరిశీలించారు. విద్యార్థుల హాజరు ఉపాధ్యాయుల హాజరు విద్యార్థుల విద్యా సామర్థ్యా లను పరిశీలించారు. డిఇఓ వెంట సెక్టోరియల్ అధికారి షర్ఫుద్దీన్ పాఠ శాల హెచ్‌ఎం రాజేందర్ ఉన్నారు.